RNI NO. TELTEL/2022/83470

manasakshi.in

# మనసాక్షి

మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మల్లె నాగిరెడ్డి

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 1. సంచిక : 346 | సోమవారం 25 సెప్టెంబర్ 2023 | పేజీలు 8 | వెల: రూ. 1.00 | epaper.manasakshi.in

## గమ్యం మరచి ప్రయాణం

**హైదరాబాద్:** ఒడిశాలో ఘోర రైలు ప్రమాద ఘటన జరిగి మూడు నెలలే అయ్యింది. అయినా దక్షిణ మధ్య (ద.మ) రైల్వే సాంకేతిక అంశాలు, సమాచార సమన్వయం వంటి అంశాల్లో గుణపాఠాలు నేర్చుకున్నట్టు కనిపించడం లేదు. కాచిగూడ–యశ్వంత్‌పుర్ వందేభారత్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆదివారం కాచిగూడ స్టేషన్‌లో ఆగిపోవాల్సిన ప్రత్యేక రైలు ఆగనే లేదు. ప్రయాణికులను దించకుండానే సీతాఫల్‌మండి స్టేషన్‌కు వెళ్లిపోయింది. దీంతో ఆ రైల్లోని విద్యార్థులు, ఇతర ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. ఈ పరిణామానికి రైల్వే అధికారులే షాక్‌కు గురయ్యారు. చరిత్రలో ఎప్పుడూ ఇలాంటి తప్పిదాన్ని చూడలేదు..అంటూ ఓ అధికారి వ్యాఖ్యానించడం ద.మ.రైల్వే నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది.కాచిగూడ–యశ్వంత్‌పుర్ వందేభారత్ రైలుని ప్రధాని మోదీ ఆదివారం మధ్యాహ్నం వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ రైల్లో కేంద్రీయ విద్యాలయం, రైల్వే పాఠశాలల విద్యార్థులను, పాత్రికేయులు, రైల్వే అధికారులు సహా ఎంపిక చేసిన మరికొందరిని మహబూబ్‌నగర్ వరకు తీసుకెళ్లారు. అక్కడ దిగాక తిరుగుప్రయాణం కోసం ప్రత్యేక రైలును ఏర్పాటుచేశారు. గమ్యస్థానం కాచిగూడ స్టేషన్. అక్కడ అందరినీ దింపాలి. కానీ ఈ రైలు కాచిగూడలో ఆగలేదు. స్టేషన్ దాటాక రెడ్‌సిగ్నల్ పడడంతో అరనిమిషం ఆగింది.



# కలి'విడి'గా కమలం నేతలు

హైదరాబాద్: బీజేపీ రాష్ట్ర నాయకత్వం తర్జనభర్జన పడుతోంది. ఇప్పటికే ఉన్న సమస్యలకు తోడు ఈటల రాజేందర్, విజయశాంతి వ్యవహారం తోడైంది. దీంతో బీజేపీ పరిస్థితి మూలిగే నక్కపై తాటిపండు పడినట్లుగా మారింది.ఫైర్ బ్రాండ్ విజయశాంతి కొన్ని రోజులుగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ప్రాధాన్యత దక్కడంలేదని అసంతృప్తితో ఉన్నారు. కొద్ది రోజులుగా ట్వీట్లతో హాట్ టాపిక్ గా మారారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతల స్వీకరణ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి మాట్లాడే అవకాశం ఇచ్చి తనకు ఇవ్వకపోవడంతో ఆమె అలిగి వెళ్లిపోయారు. తెలంగాణను వ్యతిరేకించే వారితో వేదికను పంచుకోవడం ఇష్టంలేదని బహిరంగంగానే సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాన్ని వెళ్లగక్కారు. అలాగే బండి సంజయ్ మార్పుపైనా హర్ట్ అయ్యారని మొదటి నుంచి ప్రచారం జరిగింది. ఇందుకు కారణం ఈటలే అని పలువురు చర్చించుకుంటున్నారు. తాజాగా తాను పార్టీ మారుతున్నారని సొంత పార్టీ నేతలే ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయిన రాములమ్మ ఎవరిని ఉద్దేశించి ఆ ట్వీట్ చేశారనేది ప్రశ్నార్థకంగా మారింది. అంతేకాకుండా చిట్ చాట్ పేరుతో పార్టీ అంతర్గత

**ఎన్నికల హీట్ రోజురోజుకూ పెరుగుతోంది.**

**అన్ని పార్టీలు ప్రత్యర్థులను ఇరుకున పెట్టడంపై ప్రధానంగా దృష్టిసారిస్తున్నాయి.**

**ఇప్పటికే బీఆర్ఎస్ 115 మంది అభ్యర్థుల జాబితాను ప్రకటించింది.**

**కాంగ్రెస్ జాబితా ఈనెల 24న ప్రకటించనుంది.**

**అయితే బీజేపీలో ఇప్పటి వరకు అభ్యర్థుల ఎంపికపై ఎలాంటి కసరత్తు జరగలేదు.**

**కేవలం దరఖాస్తుల ప్రక్రియ వరకే పరిమితమయ్యారు.**

**6 వేలకు పైగా అప్లికేషన్లు వచ్చాయి.**

**అందులో నుంచి అభ్యర్థులను ఏ ప్రాతిపదికన ఎంపిక చేస్తారనేది ఇప్పటి వరకు క్లారిటీ లేదు.**

విషయాలను లీకులివ్వలబోనంటూ చేసిన ట్వీట్ ఎవరిని ఉద్దేశించి అన్నారనేది ఆసక్తికరంగా మారింది.ఇకపోతే ఈటల రాజేందర్ సైతం తనపై పలువురు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మీడియా సమావేశంలో చెప్పుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆయన చేసిన వ్యాఖ్యలు ఎవరిని ఉద్దేశించి అన్నది కూడా ఆసక్తికరంగా మారింది. టిఫిన్ మీటింగ్, లంచ్ మీట్లకు భయపడేది లేదని రాజేందర్ ఘాటుగా స్పందించారు. ఎవరికి వారుగా ఎదగాలి తప్పితే పక్కవారిని తొక్కి పైకొచ్చే పద్ధతిని మార్చుకోవాలని ఈటల స్ట్రాంగ్ వార్నింగే ఇచ్చారు.

అయితే ఈ వ్యాఖ్యలు ఎవరిని ఉద్దేశించారన్నదే చర్చనీయాంశంగా మారింది.మొత్తానికి ఈ ఇద్దరి నాయకుల గురించే బీజేపీలో చర్చ జరుగుతోంది. ఎన్నికల సమయంలో ఇలాంటి అంతర్యుద్ధాలు పార్టీని ఎలాంటి పరిస్థితులకు తీసుకెళ్తుందో చూడాల్సిందే.

# తెలంగాణలో పుంజుకున్నాం, బీజేపీ ఉనికిలో లేదు

## ఐదు రాష్ట్రాల ఎన్నికలపై రాహుల్ గాంధీ

**మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణలలో గెలుస్తామని ధీమా**

**రాజస్థాన్‌లో పోటాపోటీ నెలకొందన్న రాహుల్ గాంధీ**

**విపక్షాలు కలిసికట్టుగా పని చేస్తున్నాయన్న కాంగ్రెస్ నేత**

**2024లో బీజేపీని ఆశ్చర్యానికి గురి చేస్తామని వ్యాఖ్య**



న్యూఢిల్లీ,:రానున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తప్పకుండా విజయం సాధిస్తుందని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ధీమా వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణలలో తాము గెలుస్తామ న్నారు. రాజస్థాన్‌లో పోటా పోటీ ఉండేలా కనిపిస్తోందన్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల నుంచి తాము పాఠాలు నేర్చుకున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షాల వాదనలు వినబడనీయకుండా తప్పుదోవ పట్టిస్తోందన్నారు. కర్ణాటకలో తాము చెప్పాలనుకున్నది కచ్చితంగా జనాలకు చేరేలా చెప్పామన్నారు.

విపక్షాలన్నీ కలిసికట్టుగా పని చేస్తున్నాయని, 2024లో విపక్షాల కూటమి బీజేపీని ఆశ్చర్యానికి గురి చేస్తుందన్నారు. అసోంలోని ప్రతిదిన్ మీడియా నెట్ వర్క్ నిర్వహించిన కాన్‌క్లేవ్‌లో రాహుల్ గాంధీ మాట్లాడారు. వన్ నేషన్, వన్ ఎలక్షన్ అనేది వాస్తవ సమస్యల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకని ఆరోపించారు. తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి బీజేపీ తరచూ ఇలాంటివి చేస్తుందన్నారు. భారత్‌లో సంపదలో అసమానతలు, నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి ఎన్నో సమస్యలు ఉన్నాయన్నారు. ఇండియా నుంచి భారత్ పేరు మార్పు ఇవన్నీ సమస్యల నుంచి దృష్టి మరల్చేందుకే అన్నారు.

తెలంగాణ ఎన్నికలపై కూడా రాహుల్ మాట్లాడారు. తెలంగాణలో జరగనున్న ఎన్నికల గురించి చూస్తే తాము క్రమంగా బలపడుతున్నామని, అక్కడ బీజేపీ ఉనికిలో లేదన్నారు. ఇక్కడ కమలం పార్టీ ప్రభావం పడిపోయిందన్నారు. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లలో కాంగ్రెస్ గెలుస్తుందన్నారు. రాజస్థాన్‌లో ప్రభుత్వ వ్యతిరేకత పెద్దగా లేదన్నారు.



## ప్రధాని అభ్యర్థిగా నితీష్ కుమార్‌ను మించిన సమర్థుడు లేడు: జేడీయూ నేత

**ప్రధానిగా కావాల్సిన అన్ని లక్షణాలు నితీష్ కుమార్‌లో ఉన్నాయని వ్యాఖ్య**

**I.N.D.I.A. కూటమి ఎప్పుడు ప్రధాని పేరును ప్రకటించినా అది నితీష్ కుమారేనన్న పార్టీ నేత**

**లోహియా తర్వాత మహోన్నత సోషలిస్ట్ నేత నితీష్ కుమార్ అని ప్రధానే కితాబిచ్చారని గుర్తు చేసిన మహేశ్వర్ హజారీ**

**న్యూఢిల్లీ:**ప్రధానిగా తమ పార్టీ నేత, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌ను మించిన సమర్థుడైన నాయకుడు మరొకరు లేరని డిప్యూటీ స్పీకర్, జేడీయూ నేత మహేశ్వర్ హజారీ అన్నారు. నితీష్‌ను ప్రధానమంత్రి అభ్యర్థిగా I.N.D.I.A. కూటమి త్వరలో ప్రకటిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధానిగా కావాల్సిన అన్ని లక్షణాలు నితీశ్ కుమార్‌లో ఉన్నాయన్నారు. I.N.D.I.A. కూటమి ప్రధాని పేరును ఎప్పుడు ప్రకటించినా అది నితీష్ కుమార్ పేరే అన్నారు.దేశంలో రామ్‌మనోహర్ లోహియా తర్వాత మహోన్నతమైన సోషలిస్ట్ నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది నితీష్ కుమార్ అని ప్రధాని నరేంద్రమోదీ గతంలోనే కితాబిచ్చారని గుర్తు చేశారు. నితీష్ కుమార్ ఐదుసార్లు కేంద్రమంత్రిగా పని చేశారని, 18 ఏళ్లుగా బీహార్ ముఖ్యమంత్రిగా పని చేశారన్నారు. 2024 లోక్ సభ ఎన్నికలకు ముందు పార్టీ సన్నద్ధతపై మీడియా అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పారు.మరోవైపు, నితీష్ కుమార్ మాత్రం తనకు ప్రధాని పదవిపై ఆశలు లేవని, 2024 లోక్ సభ ఎన్నికల్లో బీజేపీకి వ్యతిరేకంగా పోరాడేందుకు తాను నాయకత్వం వహిస్తానని పలుమార్లు చెప్పారు. నేను ఇప్పటికే చెప్పానని, మళ్లీ చెబుతున్నానని, తాను ఏ పదవి కోరుకోవడం లేదని, ప్రతిపక్ష నాయకులను ఏకం చేసి ముందుకు సాగుతామని నితీష్ కుమార్ గతంలో చెప్పారు.

# పరీక్షలు నిర్వహించలేని స్థితిలో కేసీఆర్ సర్కార్: కిషన్‌రెడ్డి ఫైర్

హైదరాబాద్: తెలంగాణలో కేసీఆర్ సర్కార్‌పై రాష్ట్ర బీజేపీ చీఫ్ కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్–1 ప్రిలిమ్స్‌ను హైకోర్టు మళ్లీ రద్దు చేయడంపై కిషన్‌రెడ్డి ఫైరయ్యారు. ఈ క్రమంలో కీలక వ్యాఖ్యలు చేశారు. కాగా, కిషన్‌రెడ్డి ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.. అప్పులు చేసి నిరుద్యోగులు కోచింగ్ తీసుకున్నారు. మొదటి సారి గ్రూప్–1 పరీక్ష పేపర్ లీక్ అయ్యి, అభ్యర్థులు తీవ్రంగా నష్టపోయారు. నిన్న హైకోర్టు గ్రూప్–1 ప్రిలిమ్స్‌ను మళ్లీ రద్దు చేసింది. దీనికి సీఎం కేసీఆర్ బాధ్యత వహించాలి. కేసీఆర్ ప్రభుత్వం నరక కూపంగా మారింది. కేసీఆర్ సర్కార్ తీరు వల్ల నిరుద్యోగులు ఇబ్బంది పడాల్సి వస్తోంది. నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతోంది. పరీక్షలు నిర్వహించలేని స్థితిలో కేసీఆర్ ప్రభుత్వం ఉంది అని ఘాటు విమర్శలు చేశారు.

లీకేజీతో ఓసారి..

నిర్లక్ష్యంతో మరోసారి

వివిధ రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో 503 గ్రూప్1 ఉద్యోగాల భర్తీకి గతేడాది ఏప్రిల్‌లో నోటిఫికేషన్ జారీకాగా.. 3,80,081 మంది దరఖాస్తు చేసుకున్నారు. టీఎస్‌పీఎస్సీ గతేడాది అక్టోబర్ 16న ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించింది. 1:50 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేసి మెయిన్స్ పరీక్ష తేదీలను కూడా ప్రకటించింది. కానీ టీఎస్‌పీఎస్సీ కార్యాలయం నుంచి ప్రశ్నపత్రాలు



లీకైన వ్యవహారం బయటపడటంతో గ్రూప్1 ప్రిలిమ్స్‌ను పరీక్షను రద్దు చేసింది.మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థులు ఈ నిర్ణయంతో గందరగోళంలో పడ్డారు. ఆ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అందరికీ తిరిగి జూన్ 11న ప్రిలిమ్స్ పరీక్షలను నిర్వహిస్తామని టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది. ఈ క్రమంలో రెండోసారి ప్రిలిమ్స్‌కు 3,09,323 మంది హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోగా.. 2,33,248 మంది పరీక్ష రాశారు. ఈసారి ప్రిలిమ్స్ నిర్వహణ లోపభూయిష్టంగా, అక్రమాలకు తావిచ్చేలా ఉందని పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు.. రెండో ప్రిలిమ్స్‌నూ రద్దు చేయాలని సర్కారును ఆదేశించింది.

**రద్దయితే వచ్చే ఏడాదే?**

గ్రూప్1 ప్రిలిమ్స్ రద్దు తీర్పుపై హైకోర్టు డివిజన్ బెంచ్‌లో అప్పీలు చేయాలని టీఎస్‌పీఎస్సీ నిర్ణయించింది. ఒకవేళ రద్దు తీర్పును డివిజన్ బెంచ్ సమర్థిస్తే.. మూడోసారి ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించాల్సి వస్తుంది. ఇదే జరిగితే ఇప్పట్లో ప్రిలిమ్స్ నిర్వహణ సాధ్యంకాకపోవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. నిబంధనల ప్రకారం.. పరీక్ష కోసం కనీసం రెండు నెలల గడువు ఇస్తూ తేదీని ప్రకటించాల్సి ఉంటుంది.

# మల్కాజిగిరిని వదిలే ప్రసక్తే లేదు

**మల్కాజిగిరి** :నియోజకవర్గం నుంచే పోటీ చేస్తానని బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు స్పష్టం చేశారు. ఎట్టిపరిస్థితుల్లో నియోజకవర్గ ప్రజలను తాను వదిలిపెట్టే ప్రస్తకే లేదన్నారు. మైనంపల్లి తన కుమారుడు రోహిత్ కు మెదక్ అసెంబ్లీ సీటు ఆశించారు. కానీ, సిట్టింగ్ ఎమ్మెల్యే పద్మకే బీఆర్ఎస్ టికెట్ ఇచ్చింది. అప్పటి నుంచి పార్టీకి దూరంగా ఉంటున్న మైనంపల్లి రెండు రోజుల కిందట బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. తనకు ఇచ్చిన మల్కాజిగిరి ఎమ్మెల్యే టికెట్‌ను నిరాకరిస్తున్నట్టు ప్రకటించారు. తాను ఏ పార్టీలోకి వెళ్లేది త్వరలోనే ప్రకటిస్తానని చెప్పారు. ఈ




నేపథ్యంలో తాను మల్కాజిగిరి సెగ్మెంట్‌ను వదులుకుంటున్నట్టు కొందరు అసత్య ప్రచారం చేస్తున్నారని మైనంపల్లి ఆరోపించారు. మల్కాజిగిరి ప్రజలను తప్పుతోవ పట్టించడానికి, తనకు వ్యతిరేకంగా ఓ సిస్టమే పనిచేస్తుందన్నారు. తాను కుత్బుల్లాపూర్, మేడ్చల్ నుంచి పోటీ చేస్తానంటూ వస్తున్న వార్తలో వాస్తవం లేదన్నారు. తాను, తన కుమారుడు రాజకీయలతో బతికేవారిమి కాదని, తనకు తమ కార్యకర్తలు, ప్రజలే ముఖ్యమన్నారు. క్యాడర్ కోసం ప్రాణాలిస్తానని అన్నారు. కాగా, మైనంపల్లి కాంగ్రెస్ పార్టీలో చేరుతారన్న ప్రచారం జరుగుతోంది.

# పొత్తులతో అధికారం సాధించేనా

**విజయవాడ**: 'తానొకటి తలిస్తే.. దైవమొకటి తలచింది' అన్నట్టు ఉంది ఆంధ్రప్రదేశ్‌లోని అధికార వైఎస్ఆర్‌సిపి పరిస్థితి. అవినీతి ఆరోపణలతో చంద్రబాబును రాజమండ్రి జైలుకు పంపించిన వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వానికి జనసేనాని పవన్ కల్యాణ్ టిడిపితో పొత్తు ప్రకటన చేసి రాజకీయ పంచ్ ఇచ్చారు. జైల్లో ఉన్న చంద్రబాబు నాయుడును పరామర్శించిన పవన్ కల్యాణ్ జైలు ప్రాంగణంలోనే రాబోయే ఎన్నికల్లో జనసేన టీడీపీ కలిసికట్టుగా పోటీ చేస్తాయని ప్రకటిస్తూనే, ఎన్‌డిఎలో తాము భాగస్వామ్యంగా ఉన్నామని, బిజెపి కూడా తమ కూటమిలో చేరుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.జనసేన ఎన్డీయేలో భాగస్వామ్యమై, బీజేపీతో కలిసి నడుస్తామని, ఆ పార్టీ ఇచ్చే రోడ్‌మ్యాప్ ద్వారా ముందుకు సాగుతామని పవన్ కల్యాణ్ ప్రకటించి మూడు సంవత్సరాలు కావొస్తున్నా అది ఇంకా కార్యరూపం దాల్చలేదు. బిజెపి తమ రోడ్ మ్యాప్‌ను ఇవ్వకపోగా రాష్ట్రంలోని వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వానికి అన్నివిధాలుగా సహాయ సహకారాలు అందిస్తూనే ఉంది. బిజెపి కేంద్రనాయకత్వం వైఎస్ఆర్‌సిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తమ దత్తపుత్రుడిగా చూసుకుంటూ అన్ని విధాల సహకరిస్తున్నా ఇంకా ఆ పార్టీపైన జనసేన అధినేత ఆశలు పెట్టుకోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.జనసేన – టిడిపి కూటమిగా ఏర్పడింది "జనహితం కోసమా..? రాజ్యాధికారం కోసమా..?" జెండాలు వేరైనా, ఎజెండాలు ఒకటైనప్పుడు, ఆ ఎజెండా కూడా జనహితం కోసమైతే ప్రజలు ఆదరిస్తారు. ఈ విషయం అనేకసార్లు చరిత్రలో రుజువైంది.అధికారం కోసం కాదు, రాష్ట్ర భవిష్యత్తు కోసం, రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం కోసమే కాకుండా, నాలుగున్నర సంవత్సరాల వైఎస్ఆర్‌సిపి పాలనలో రాష్ట్రంలో జరిగిన విధ్వంసం, ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడం, కక్ష సాధింపు చర్యలు చేపట్టడం వంటి చర్యలను అడ్డుకోవడం కోసమే పొత్తులు పెట్టుకుంటున్నామని జనసేన పార్టీ అధినేత సెప్టెంబర్ 14 వ తేదీన రాజమహేంద్రవరంలో, మంగళగిరిలో సెప్టెంబర్ 16వ తేదీన జనసేన పార్టీ ముఖ్యనాయకుల సమావేశంలో స్పష్టతనిచ్చారు. దీనికి కొనసాగింపుగా ఈ కూటమి ఉమ్మడిగా చేపట్టాల్సిన కార్యక్రమాలను పర్యవేక్షించే బాధ్యతలను మాజీ అసెంబ్లీ స్పీకర్, జనసేనపార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌కు అప్పగించారు. ఈ ప్రకటనలతో కూటమి లక్ష్యంపై ఆయనకున్న స్పష్టత ఉన్నట్లు అర్థమౌతోంది.టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టుతో కంగుతిన్న ఆ పార్టీ నాయకత్వం ఇంకా కోలుకున్నట్లు కనబడటం లేదు. దానికి నిదర్శనం కూటమిలో పెద్దపార్టీగా ఉన్న టిడిపి మాత్రం ఈ కూటమి లక్ష్యంపై ఇంకా స్పష్టతనివ్వలేదు. జనసేనాని కూటమిపై ముందడుగులు వేస్తున్నా పెద్దన్న పాత్ర పోషించాల్సిన టిడిపి మాత్రం ఉమ్మడిగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఏర్పాటు చేసుకోవాల్సిన కమిటీని ఇప్పటి వరకు నియమించుకోలేదు.

కూటమి లక్ష్యం నెరవేరాలంటే ప్రజలు ఏమి కోరుకుంటున్నారు? వారి ఆకాంక్షలు ఏమిటి? ముందుగా తెలుసుకొని అందుకు అనుగుణంగా కామన్ మినిమమ్ ప్రోగ్రామ్ (సిఎంపి) రూపొందించుకొని ప్రజలు ముందుకు వెళ్ళాలి. ఈ 'కామన్ మినిమమ్ ప్రోగ్రామే' రాబోయే ఎన్నికల్లో కీలకం అవడంతోపాటు ఇరు పార్టీల భవిష్యత్తును నిర్ణయిస్తుంది.కూటమి అధికారంలోకి వస్తే ప్రస్తుతం వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను రద్దు చేస్తుందని వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు గ్రామగ్రామాన ప్రచారం చేస్తూ ప్రజలను భయభ్రాంతులను చేస్తున్నారు. ప్రభుత్వం మారితే పథకాలు ఆగిపోతాయని ప్రచారం చేస్తున్న వైఎస్ఆర్‌సీపీ, అదే సమయంలో రాష్ట్ర అభివృద్ధి కూడా ఆగిపోతుందని చెప్పటం లేదంటే రాష్ట్ర అభివృద్ధి అంశంపై ఆ పార్టీ ఆశలు పెట్టుకోలేదని స్పష్టమవుతోంది. దీన్ని టిడిపి – జనసేన కూటమి అందిపుచ్చుకొని పథకాలతో సరిపెట్టుకోకుండా రాష్ట్రాభివృద్ధికి ఎలాంటి చర్యలు చేపడుతుందో కామన్ మినిమమ్ ప్రోగ్రామ్ (సిఎంపి)లో పొందుపరిస్తే కచ్చితంగా ప్రజల్లో ఆదరణ లభిస్తుంది.ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్ఆర్‌సిపి నేతలు రాబోయే అసెంబ్లీ ఎన్నికలు ధనికులకు పేదలకు మధ్య 'క్లాస్‌వార్' అని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. ఈ ప్రచారాలను తిప్పి కొట్టడం జనసేన–టిడిపి కూటమికి పెద్ద సవాలే. ఈ ప్రచారాన్ని దీటుగా ఎదుర్కోవాలంటే వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం పథకాల కంటే మెరుగైన సంక్షేమ పథకాలను అందిస్తామనే భరోసాను కల్పిస్తేనే ప్రజలు కూటమిని ఆదరిస్తారు, పట్టం కడతారు.ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో సకలజనులు కోరుకుంటున్నది సంక్షేమంతోపాటు, అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని. వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం, నవరత్నాల పేరుతో వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తోంది. ఇలాంటి సంక్షేమ పథకాలనే జనసేన– టిడిపి కూటమి కూడా తమ కామన్ మినిమమ్ ప్రోగ్రామ్ (సిఎంపి)లో ప్రకటిస్తే ప్రస్తుత ప్రభుత్వాన్ని దించాల్సిన అవసరం ఎందుకనే ప్రశ్న ఉత్పన్నమౌతోంది. కేవలం సంక్షేమం మాత్రమే కాకుండా, అభివృద్ధికి కూడా సమప్రాధాన్యత ఇస్తూనే సంక్షేమ పథకాల అమలు కూడా మరింత మెరుగ్గా అందిస్తేనే ప్రజలు కూటమిని ఆదరిస్తారు.ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో సకలజనులు "ప్రతీ చేతికి పని – ప్రతీ చేనుకు నీరు" కోరుకుంటున్నారు. దీంతోపాటు రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు రావాలని, తమ ప్రాంతంలోనే తమకు ఉపాధి కల్పించాలని, కులవృత్తులను పరిరక్షించాలని, ప్రకృతి వనరులను కాపాడాలని, గ్రామాల్లో స్వయం పరిపాలన రావాలని, రోడ్లకు మరమ్మతులు చేయాలని, వైద్య సదుపాయాలు మెరుగుపర్చాలని కోరుకుంటున్నారు. నిత్యావసర వస్తువుల ధరలను అదుపులోకి తేవాలని, ప్రజల మానప్రాణాలకు రక్షణ కల్పించాలని, ముఖం చూసి బొట్టు పెట్టే విధానానికి స్వస్తి పలికి అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలని, కేంద్రీకృత అభివృద్ధి కాకుండా, వికేంద్రీకరణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆశిస్తున్నారు. సామాజిక న్యాయానికి ప్రాధాన్యత ఇవ్వాలని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సబ్‌ప్లాన్‌నిధులను ఆ వర్గాలకే ఖర్చు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులకు 1వ తేదీన జీతాలు ఇవ్వాలని, జాబ్ క్యాలెండర్ ద్వారా ప్రతీ సంవత్సరం ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయాలని ఆకాంక్షిస్తున్నారు.

జనసేన – టిడిపి అగ్రనేతలు ఇప్పటికే వివిధ సందర్భాల్లో పలు హామీలిచ్చారు. వీటిని 'కామన్ మినిమమ్ ప్రోగ్రాం' (సిఎంపి)లో చేర్చడంతోపాటు వీటి సాధ్యసాధ్యాలపై అధ్యయనం చేయాలి. ప్రభుత్వాన్ని విమర్శిస్తూ బయట నుంచి ఎన్ని ప్రకటనలు చేసినా చెల్లుబాటు అవుతుంది. కానీ అధికారంలోకి వచ్చాక బాధ్యత పెరుగుతుంది. జనసేన – టిడిపి కూటమి పగ్గాలు చేపడితే ఇచ్చిన హామీలను అమలు చేయాల్సి ఉంటుంది. దీనికి జనసేన –టిడిపి అగ్రనేతలు జవాబుదారిగా ఉండాలి. దీన్ని దృష్టిలో ఉంచుకొని కామన్ మినిమమ్ ప్రోగ్రామ్‌లో (సిఎంపి) చేర్చే ప్రతీ ఒక్క అంశంపై నిశితంగా అధ్యయనం చేయాలి.వారాహియాత్ర, జనవాణి కార్యక్రమం సందర్భంగా జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ప్రజలకు వివిధ హామీలిచ్చారు. దీంతోపాటు జనసేన షణ్ముక వ్యూహంతో ముందుకు వెళ్తామని ప్రజలకు వాగ్దానం చేసింది. షణ్ముక వ్యూహంలో పొందుపరిచిన సంపన్న ఆంధ్రప్రదేశ్, అమరావతి రాజధాని, అల్పాదాయవర్గాల వారి ఇళ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుక, జనసేన సౌభాగ్యపదం, వ్యవసాయం – బంగారు ఫలసాయం, మన ఆంధ్రప్రదేశ్ – మన ఉద్యోగాలు తదితర ఆరు అంశాల అమలుపై కామన్ మినిమమ్ ప్రోగ్రామ్ (సిఎంపి)లో స్పష్టతనివ్వాలి.టిడిపి మినీ మహానాడు సందర్భంగా 'భవిష్యత్తుకు గ్యారెంటీ' పేరుతో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన యువతకు అండగా 'యువగళం', రైతన్నకు భరోసాగా 'అన్నదాత', మహిళాసాధికారతకు 'మహాశక్తి', 'ఇంటింటికీ నీరు', బీసీలకు 'రక్షణ చట్టం', పేదలను ధనికులుగా మార్చేందుకు 'పూర్ టు రిచ్' వంటి పథకాలను ప్రకటించారు.

టిడిపి యువనేత నారా లోకేశ్ పాదయాత్ర సందర్భంగా ప్రకటించిన పలు డిక్లరేషన్ల అమలు చేయడానికి సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేసి కామన్ మినిమమ్ ప్రోగ్రామ్ (సిఎంపి)లో చేర్చాలి.ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో పేర్కొన్న అంశాలు, విభజన సందర్భంగా పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పది సంవత్సరాలైనా నెరవేర్చలేదని, రాష్ట్రానికి బిజెపి తీరని అన్యాయం చేస్తుందనే భావన ఆంధ్రప్రదేశ్ ప్రజల్లో నెలకొంది. ఈ భావనను తొలగించడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోగా, రాష్ట్రంలోని వైఎస్ఆర్‌సిపి, టిడిపి నేతల బలహీనతలను, వారిపై ఉన్న కేసులను అడ్డం పెట్టుకుని రాష్ట్రానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది. ప్రజల మద్దతు లేకుండా నోటాతో పోటీ పడుతున్న బిజెపి పట్ల అధికార వైఎస్ఆర్‌సిపి, ప్రధాన ప్రతిపక్షం టిడిపి తమ స్వప్రయోజనాల కోసం రాష్ట్ర హక్కులను తాకట్టు పెడుతున్నారు. వీటిని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. తగిన సమయంలో ప్రజలు వీరికి గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు.ఈశాన్య రాష్ట్రాలు అధికారంలో ఉన్న పార్టీలు, కేంద్ర ప్రభుత్వానికి అడుగులకు మడుగులు ఒత్తుతున్నాయనే విధంగానే ప్రస్తుతం వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వంతో పాటు, ప్రధాన ప్రతిపక్ష పార్టీ తెలుగుదేశం కూడా ఆ బాటలోనే నడుస్తున్నాయి. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని వైఎస్ఆర్‌సిపి, టిడిపి, జనసేన పార్టీలను వంగమంటే, సాగిలపడే విధంగా వ్యవహరిస్తూ ఢిల్లీ నేతల పాదాల వద్ద రాష్ట్ర హక్కులను పణంగా పెడుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం చేసిన బిజెపితో జతకట్టడానికి పాకులాడితే కూటమి విశ్వసనీయతపై విజ్ఞులైన రాష్ట్ర ప్రజలకు అనుమానాలొచ్చే అవకాశాలు ఉన్నాయి.రాష్ట్ర విభజనతో అన్యాయం జరిగిందనే అభిప్రాయం రాష్ట్రంలో సర్వత్రా ఉంది. ప్రధాని నరేంద్రమోదీ మొదలుకొని కేంద్ర నాయకులు, రాష్ట్ర నాయకులు అందరూ అన్యాయం జరిగిందంటారే కానీ న్యాయం చేయడానికి మాత్రం ముందుకు రారనే అసంతృప్తి ప్రజల్లో ఉంది. ఆంధ్రప్రదేశ్ వెనుకబాటుకు రాష్ట్ర ప్రభుత్వం కారణమని కేంద్రం అంటే, కేంద్రం వివక్ష కారణమని రాష్ట్ర ప్రభుత్వం ఇలా ఒకరిపై ఒకరు అభాండాలు వేసుకుంటూ రాజకీయం పబ్బం గడుపుకుంటారు కానీ, రాష్ట్రాభివృద్ధికి కృషి చేయడం లేదని ప్రజలు భావిస్తున్నారు.

# రాష్ట్ర ఉత్సవంగా మొల్ల జయంతి

**కడప:** రామాయణాన్ని అతి సులువైన పదాలతో తెలుగులో రాసి తన సరళమైన పదజాలానికి అందరూ ముద్దులయ్యేలా చేసిన కవయిత్రి మొల్ల. ఆమె రాసిన రామాయణం 'మొల్ల రామాయణం'గా ఎంతో ప్రసిద్ధి చెందింది. రామాయణాన్ని తెలుగులో రాసిన తొలి కవయిత్రిగా కూడా ఆమె ఎంతో పేరు ప్రఖ్యాతలు గాంచింది. అందుకే ప్రభుత్వం ఇప్పుడు మొల్ల జయంతి అయిన మార్చి 13వ తేదీని రాష్ట్ర ఉత్సవంగా చేయాలని నిర్ణయించి జీవో(99)ను విడుదల చేసింది. మొల్ల అసలు పేరు ఆతుకూరి మొల్లమాంబ. ఆమె 16వ శతాబ్దపు తెలుగు కవయిత్రి. తెలుగులో తాను రాసిన రామాయణం మొల్ల రామాయణంగా ప్రసిద్ధి చెందింది.ఈమె కుమ్మరి కుటుంబంలో జన్మించింది. మొల్ల శ్రీ కృష్ణదేవరాయల సమయంలోనిదని కూడా ప్రసిద్ధి. ఇక మొల్ల రచనలను చదివినవారు మొల్ల రచనా శైలి చాలా సరళమైందని, రమణీయమైనదని అంటారు.మొల్ల స్వస్థలం కడప జిల్లా, గోపవరం మండలం, గోపవరం గ్రామం. ఈ గ్రామం కడప పట్టణానికి 56 కి.మీ దూరంలో, బద్వేలుకు 5 కిలోమీటర్ల దూరంలో ఉంది. కొన్ని మూలాల ఆధారంగా మొల్ల స్వంతంత్ర భావాలు కలిగి ఉండేదని, చిన్న తనంలోనే తల్లిని కోల్పోగా తండ్రి కేసన శెట్టి ఈమెను గారాబంగా పెంచారని ఈమెకు తండ్రి అంటే అమిత ఇష్టం కావడంతో పెళ్ళి కూడా చేసుకోలేదని స్థానికులు చెబుతారు. మొల్ల రామాయణం మొత్తం ఆరు కాండాలలో 871 పద్యాలతో కూడుకుంది. ఈ కావ్యాన్ని మొల్ల కేవలం ఐదు రోజులలో రాసిందని ప్రతీతి. మొల్ల రచన ఆనాటి పద్ధతికి విరుద్ధంగా వాడుక భాషకు దగ్గరగా ఉండేదని సాహిత్యకారులు చెబుతుంటారు.పలువురు కవులు, రచయితలు, కవయిత్రులు, కుమ్మర, శాలివాహన సంఘం ఇచ్చిన వినతుల మేరకు సీఎం జగన్ నేతృత్వంలోని ఏపీ ప్రభుత్వం మొల్ల జయంతిని రాష్ట్ర ఉత్సవంగా చేయడానికి పూనుకున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి ముత్యాల రాజు తెలిపారు. అందుకు గానూ ప్రభుత్వం జీవో (99) ను కూడా విడుదల చేసింది. ఈ ఉత్సవాలను ప్రతి ఏడాది మార్చి 13వ తేదీన జరపనున్నట్లు ముత్యాల రాజు తెలిపారు . ఈ కార్యక్రమాలను బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మొల్ల జయంతిని రాష్ట్ర ఉత్సవంగా జరపడాన్ని కవులు, రచయితలు స్వాగతించి హర్షం వ్యక్తం చేశారు.

# భలే.. భలే గిరాకీ

## గాడిద పాల కోసం జనాలు

**ఏలూరు,:**'గంగి గోవు పాలు గరిటెడైనా చాలు.. కడివడైన నేమి ఖరము పాలు..' వేమన పద్యంలోని తొలి రెండు పంక్తులు ఇవి. ఖరము అంటే గాడిద పాలు నిరుపయోగమైనవని వేమన పద్యం లోని సారాంశం. అయితే ఇపుడు సీన్ రివర్స్ అయింది. గోవు పాలు తాగే వారు తగ్గి గాడిద పాలు కోసం ఎగబడే వారు పెరిగిపోతున్నారు. దీంతో వీటి పెంపకం దారులు వీధుల్లో తిరుగుతూ గాడిద పాలు విక్రయిస్తున్నారు. ఇపుడు ఏలూరు జిల్లా ద్వారకాతిరుమలలో గాడిద పాలు విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. రండి బాబు రండి? మంచి తరుణం మించిన దొరకదు. ఆలసించిన వారికి ఆశయాభంగం.. అనే విధంగా జోరుగా గాడిద పాలు అమ్మకాలు జరుగుతున్నాయి. ఏంటి గాడిద పాలకు అంత డిమాండ్ ఉందనుకుంటున్నారా.. అవును మీరు అనుకుంటున్నది నిజమే! గాడిద పాలకు ఉన్నంత డిమాండ్ మరి ఏ పాలకు లేదు.ఎన్నో దీర్ఘకాలిక వ్యాధులు గాడిద పాల ద్వారా నయం చేయవచ్చని చెబుతున్నారు. మైక్ లో అనౌన్స్మెంట్లు చేసి మరి గాడిద పాలు అమ్ముతుంటే జనం ఊరకనే ఉంటారా.. వాటిని కొనేందుకు ఎగబడుతున్నారు. అసలు ఎక్కడ గాడిద పాలు అమ్ముతున్నారు? వాటి ధర ఎంత? గాడిద పాలు త్రాగటం ద్వారా తగ్గే దీర్ఘకాలిక వ్యాధులు ఏమిటి..? ఈ స్టోరీలో తెలుసుకుందాం.. ఏలూరు జిల్లా ద్వారకాతిరుమలలో ఓ మైక్ అనౌన్స్మెంట్ ఇళ్లలో నిద్రిస్తున్న స్థానికులను బయటకు వచ్చేలా చేసింది. ఆ అనౌన్స్మెంట్ వినగానే స్థానిక ప్రజలు పరుగు పరుగున రోడ్లమీదకు వచ్చారు. గాడిద పాలు.. గాడిద పాలు.. ఆయాసానికి, ఉబ్బసానికి, జలుబుకి, దగ్గుకి అంటూ అనౌన్స్మెంట్ వినిపిస్తోంది. తెలంగాణ రాష్ట్రం మంచిర్యాలకు చెందిన ఓ గాడిద యజమాని తన గాడిదను తీసుకుని ద్వారకాతిరుమలకు వచ్చాడు.అక్కడ వీధివీదినా తిరుగుతూ గాడిద పాలు అమ్మకాలు జోరుగా సాగించాడు

. గాడిద పాలు తాగడం ద్వారా ఆయాసం, ఉబ్బసం, దగ్గు, జలుబు, గురక, కీళ్ల నొప్పులు, వాతం నొప్పులు వంటి దీర్ఘకాలిక రోగాలు నయమవుతాయని చెబుతున్నాడు గాడిద పాలు యజమాని.. అంతేకాక గాడిద పాలు మనిషికి మంచి బలమని, అవి త్రాగడం ద్వారా ఎటువంటి హాని ఉండదని తెలిపాడు. అయితే తాను అమ్మే గాడిద పాలు కూడా చాలా కాస్ట్లీ గా వున్నాయి. గాడిద యజమాని దగ్గర ఉన్న రెండు గిన్నెలలో పాలు స్వయంగా స్థానికుల ముందే తీసి అమ్ముతున్నాడు. అందులో పెద్దవాళ్లకైతే పెద్ద గిన్నెడు పాలు.. చిన్నపిల్లలకైతే చిన్న గిన్నెడు పాలు విక్రయిస్తున్నాడు. పెద్ద గిన్నెడు పాలు రూ.900, చిన్న గిన్నెడు పాలు రూ.600గా ధర నిర్ణయించాడు.పెద్దవాళ్లకైనా, చిన్నవాళ్ళకైనా ఒక రోజులో మూడు పూటలు ఆ పాలు పట్టించాలని గాడిద యజమాని చెబుతున్నాడు. తాను నాలుగైదు రోజులు ఇక్కడే ఉంటానని ఆ తర్వాత వేరే ఊరు వెళ్లిపోతానని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నాడు. అయితే ఆయాసం, ఉబ్బసం వంటి దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్న స్థానికులు సైతం గాడిద పాలను జోరుగా కొనుగోలు చేశారు. అయితే గాడిద పాలు త్రాగటం ద్వారా అతను చెప్పిన రోగాలు తగ్గుతాయో లేదో తెలియదు కానీ ప్రజలు మాత్రం గాడిద పాలు తాగితే అనారోగ్య పరిస్థితులు గురికాకుండా ఉంటామని గట్టి నమ్మకంతో ఉన్నారు.

# కాంగ్రెస్ లో వడపోతలు షురూ...

**హైదరాబాద్:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేసేందుకు కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ దేశ రాజదాని ఢిల్లీలో సమావేశమైంది. కాంగ్రెస్ వార్ రూములో స్క్రీనింగ్ కమిటీ ఛైర్మన్ మురళీధరన్ నాయకత్వంలో ఈ సమావేశం జరిగింది. స్క్రీనింగ్ కమిటీ సమావేశానికి



జిగ్నేష్ మేవాని, బాబా సిద్దిక్, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ మాణిక్ రావు ఠాక్రే, పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మధుయాష్కీ, భట్టి విక్రమార్క హాజరు అయ్యారు. ఇప్పటికే అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేసిన రాష్ట్ర నాయకత్వం.. ఆ నివేదికను ఢిల్లీ సమావేశానికి తీసుకువచ్చింది. 119 నియోజవర్గాలకు దాదాపు 300 పేర్లను స్క్రీనింగ్ కమిటీకి తెలంగాణ ప్రదేశ్ ఎలక్షన్ కమిటీ సిఫారసు చేసింది. కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ భేటీ అయిన విషయం తెలిసిందే. అభ్యర్థుల ఎంపికపై దాదాపు రెండున్నర గంటల పాటు కసరత్తు చేశారు. అయితే నిన్న లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఓటింగ్ కారణంగా అర్ధాంతరంగా సమావేశం నిలిచిపోయింది. ఈ రోజు సమావేశంతో అభ్యర్థుల ఎంపిక వ్యవహారం ఓ కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. నేడు దాదాపు 40 మంది పేర్లను ఖరారు చేసినట్లు సమాచారం.తెలంగాణ కాంగ్రెస్ లో గతంలోలా పరిస్థితులు లేకుండా సీనియర్ నేతలందర్నీ లైన్లో పెడుతున్నారు. ఎన్నికలకు సంబంధించి కమిటీల్లో ప్రాధాన్యం దక్కడం లేదని ఫీలవుతున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మధుయాష్కీలకు తాజాగా? స్క్రీనింగ్ కమిటీలో చోటు కల్పించారు.. ఇటీవల వారిద్దరూ? అసంతృప్తిగా ఉంటున్నారు. వెంటనే.. పరిస్థితిని చక్కదిద్దేందుకు స్క్రీనింగ్ కమిటీలో చోటు కల్పించారు. మరో వైపు బుస్సు యాత్రకు కాంగ్రెస్ హైకమాండ్ ప్లాన్ చేసింది. పార్టీ ముఖ్య నేతలతో ఉత్తర తెలంగాణ జిల్లాల నుంచి చేపట్టాలని ప్రాథమికంగా తీర్మానించిన నేతలు.. తేదీలను త్వరలో ఖరారు చేయనున్నారు. ఈ బస్సు యాత్రలో సీనియర్లు అందరూ పాల్గొనే అవకాశం ఉంది. కాంగ్రెస్ పార్టీ ఐక్యంగా ఉందని.. స్థిరమైన పాలన అందిస్తామని ప్రజలకు నమ్మకం కలిగేలా ఈ యాత్ర ఉంటుందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ లో అసంతృప్త స్వరాలు తగ్గిపోయాయి. పెద్దగా పార్టీకి ఎవరూ వ్యతిరేకంగా మాట్లాడటం లేదు.రెడ్డి పూర్తిగా డామినేట్ చేస్తున్నారన్న విమర్శలు, అలకలు ఉన్నప్పటికీ? .ఆయనకు పూర్తిగా చార్జ్ ఇవ్వలేదని? హైకమాండ్ ఆలోచనతోనే అన్నీ జరుగుతున్నాయన్న అభిప్రాయాన్ని కల్పిస్తున్నారు. ఇలాంటి సమయంలో పార్టీకి ఎవరైనా వ్యతిరేకంగా మాట్లాడితే ఊరుకునేది లేదన్న సంకేతాలు కూడా గట్టిగా పంపడంతో.. కాంగ్రెస్ లో పరిస్థితి లైన్ లోకి వచ్చిందన్న అభిప్రాయం వినిపిస్తోంది.ఎల్బీ నగర్ నియోజకవర్గం నుండి ఎన్నికల బరిలో దిగేందుకు మధుయాష్కి గౌడ్ దరఖాస్తు చేసుకోవడంతో కాంగ్రెస్ పార్టీలో ముసలం మొదలైంది. ఇక్కడి నుండి పోటీ చేసేందుకు పార్టీ సీనియర్ నాయకులు జక్కిడి ప్రభాకర్ రెడ్డి, మల్ రెడ్డి రాంరెడ్డిలు సంవత్సరాలుగా తమ ప్రయత్నాలు చేసుకుంటున్నారు. టీపీసీసీ పిలుపు మేరకు అన్ని కార్యక్రమాలు చేపడుగూ నిత్యం ప్రజల మధ్య ఉంటూ వస్తున్నారు. ఇలాంటి తరుణంలో మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్ తాను స్థానికుడినే అంటూ ఎల్బీ నగర్ నుండి పోటీ చేసేందుకు ముందుకు రావడంతో సెగ్మెంట్ కాంగ్రెస్ నాయకులలో ఆందోళన మొదలైంది. ఆయన రాకను వ్యతిరేకిస్తున్న వారు ఏకంగా గాంధీభవన్ లోనే ఆయనకు వ్యతిరేకంగా వాల్ పోస్టర్లు వేశారు. దీంతో ఎల్బీ నగర్ నుండి పోటీ ఆయన పోటీ చేసి విజయం సాధించడం అంత సులువు కాదనేది స్పష్టం కాగా గ్రూపు తగాదాలు బహిర్గతమయ్యాయి.

# టెక్నాలజీతో భర్తకు మోసం...

**బెంగళూరు:** రోజు రోజుకు టెక్నాలజీ కొత్త పుంతలు తొక్కుతోంది. అందుకు అనుగుణంగా ఆన్ లైన్ లావాదేవీలు కూడా అదే స్థాయిలో జరుగుతున్నాయి. జేబులో క్యాష్ లేకున్నా ప్యాకెట్‌లో స్మార్ట్ ఫోన్ ఉంటే చాలు ఇంటర్నెట్ వినియోగం దగ్గర నుంచి పేమెంట్స్ వరకు అన్ని ఆన్ లైన్‌లోనే జరుగుతున్నాయి. జాబ్ వేకెన్సీ కోసం ఆఫీస్‌ల చుట్టూ తిరగక్కర్లేదు. క్యాష్ కోసం బ్యాంకుకు వెళ్లే పనిలేదు. ఇలా ఒకటి రెండు కాదు చాటింగ్ దగ్గర నుంచి షాపింగ్ వరకు ఇలా ప్రతీ పని ఆన్ లైన్‌లో సులభంగా చేసుకోవచ్చు. టెక్నాలజీపై అవగాహన లేకపోతే అంతే సంగతి.తెలియక అమాయకులు ఇబ్బందులను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. టెక్నాలజీని మిస్ యూజ్ చేస్తున్న కొంతమంది కేటుగాళ్లు అమాయకుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని బురిడీ కొట్టిస్తున్నారు. దీంతో తమకు తెలియకుండానే పెద్దమొత్తంలో జేబులు గుల్లవుతున్నాయి.కాబోయే భార్య అని నమ్మితే నట్టేట ముని చేసింది. దీంతో ఆయన నమ్మిన వ్యక్తి చివరకు కోటి రూపాయలు పోగొట్టుకున్నాడు. ఇంతకీ అసలు ఏం జరిగిందంటే.... సోషల్ మీడియా అందుబాటులోకి వచ్చాక ఆదాయ మార్గాలకు కొదవ లేకుండా పోయింది. ఇంట్లో కూర్చుని లక్షలు సంపాదించుకుంటున్నారు. అయితే ఇదే సోషల్ మీడియా ద్వారా కొందరు లక్షలు పోగొట్టుకొని లబోదిబోమంటున్నారు. ప్రస్తుత కాలంలో ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్న బ్యాంకు ఖాతాలు ఖాళీ చేస్తున్నారు. ఇలాంటి ఘటనకు సంబంధించి వార్తలు మనం ప్రతిరోజు చూస్తుంటాం. తాజాగా ఇలాంటి అనుభవమే ఒక వ్యక్తికి ఎదురైంది. కాబోయే భార్య కదా అని అతిగా నమ్మేశాడు. సీన్ కట్ చేస్తే కోటి రూపాయలు పోగొట్టుకున్నాడు.బెంగళూరుకు చెందిన ఓ వ్యక్తి ప్రైవేట్ కంపెనీలో హెచ్ఆర్ ప్రొఫెషనల్ గా పనిచేస్తున్నాడు. ఇతడు తన భార్యకు విడాకులు ఇచ్చి ప్రస్తుతం ఒంటరిగా ఉంటున్నాడు. రెండో వివాహం చేసుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించగా... ఇటీవల ఓ మాట్రిమోనియల్ వెబ్ సైట్ తన వివరాలను నమోదు చేశాడు. దీంతో ఇటీవల అతడికి బెంగళూరుకు చెందిన ప్రగతి అనే మహిళ నుంచి మెసేజ్ వచ్చింది. తాను కూడా రెండవ వివాహం చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్టు చెప్పింది. ఇద్దరి అభిప్రాయాలు నచ్చడంతో రోజు చాటింగ్ చేసుకునే అంతగా పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలోని ఆమెను ఎంతగానో నమ్మాడు. చివరిగా అతని ఆశను అవకాశంగా తీసుకుంది.ఓ రోజు అతనితో తాను ఆన్లైన్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ ట్రేడింగ్ ప్లాట్ ఫార్మ్ లో పెట్టుబడి పెట్టినట్టు చెప్పింది. పెట్టిన పెట్టుబడికి 12 కోట్ల వరకు లాభం వచ్చిందని నమ్మబలికింది. దీంతో ఆమె మాటలు నమ్మిన వ్యక్తి ట్రేడింగ్ ప్లాట్ ఫార్మ్ లో 1.5 కోట్లు పెట్టుబడి పెట్టాడు. అయితే ఈ క్రమంలో అతడి అకౌంట్ కు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకున్న ఆమె... అతన్ని అందులో నుంచి బ్లాక్ చేసి... చివరకు ఆ డబ్బులను తానే కొట్టేసింది. అటువైపు నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో బాధితుడు మోసపోయానని తెలుసుకొని పోలీసులను ఆశ్రయించాడు. పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారుమ్యాట్రిమోనియల్ ప్లాట్ ఫామ్ ద్వారా ప్రజలు నమ్మి మోసపోవద్దని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# 30 నుంచి జగనన్న ఆరోగ్య సరోక్ష

**విజయవాడ,:** ఎన్నికల వేళ జగనన్న 'ఆరోగ్య సురక్ష'.. అనే వినూత్న పథకంతో ప్రజల ముందుకొచ్చింది వైసీపీ ప్రభుత్వం. ప్రతి ఇంటికీ ప్రభుత్వం సిబ్బంది వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించడం, ఆ తర్వాత మెడికల్ క్యాంపులు పెట్టి వారికి మందులు ఇవ్వడం, అవసరమైన వారికి శస్త్ర చికిత్సలకు సిఫార్సు చేయడం ఈ పథకం ఉద్దేశం. అయితే ఈ పథకాన్ని అడ్డు పెట్టుకుని ప్రభుత్వం పార్టీ కోసం సీక్రెట్ సర్వే చేస్తోందనే ఆరోపణలు కూడా వినపడుతున్నాయి. ప్రజల వద్దకు వెళ్లే వైద్య సిబ్బంది ప్రభుత్వ పనితీరు ఎలా ఉందని ఆరా తీస్తున్నారు. అన్ని పథకాలు అమలవుతున్నాయా లేదా అని తెలుసుకుంటున్నారు. గత పాలనకు, ఈ పాలనకు పోలికలేంటని అడుగుతున్నారు. ఆ తర్వాత వారినుంచి వాలంటీర్లు, గృహసారథులకు సమాచారం వెళ్తోంది. ఇదంతా ఓ ప్లాన్ ప్రకారం చేపట్టిన సీక్రెట్ సర్వే అని అంటున్నారు. ఇటీవల జగనన్న సురక్ష పేరుతో రుసుము లేకుండా సర్టిఫికెట్లు ఇచ్చే కార్యక్రమం చేపట్టారు. ముందుగా వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది ప్రజల వద్దకు వెళ్లి వారికి అవసరం ఉన్న సర్టిఫికెట్ల గురించి నమోదు చేసుకుని ఆ తర్వాత గ్రామసభల్లో ఆయా సర్టిఫికెట్లు మంజూరు చేసేవారు. ఇప్పుడు అదే విధానంలో జగనన్న ఆరోగ్య సురక్ష తెరపైకి తెచ్చింది ప్రభుత్వం. ఈనెల 16నుంచి సర్వే మొదలైంది. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, ఏఎన్ఎం, ఆశా వర్కర్ లు గ్రామం, పట్టణంలో.. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటున్నారు. ఇప్పటి వరకూ 18.81 లక్షల ఇళ్లను వీరు సందర్శించాయి. జ్వరం, బీపీ, షుగర్, ఇతర దీర్ఘకాలిక వ్యాధి బాధితుల వివరాలు సేకరిస్తున్నారు. జ్వరం, బీపీ, షుగర్ లక్షణాలున్న వారికి ఇంటివద్దే పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆరోగ్య సురక్షలో భాగంగా ఏడు రకాల పరీక్షలను ఇంటి వద్దే చేస్తున్నారు. ఇలా ఇప్పటివరకూ జరిగిన సర్వేలో 20 లక్షలకు పైగా పరీక్షలు నిర్వహించారని అధికారిక సమాచారం. ఈ పరీక్షల ఫలితాలను ప్రజలకు తెలియజేయడంతోపాటు.. హెల్త్ క్యాంప్ నిర్వహించిన సమయంలో అందుబాటులో ఉంచుతారు. ఆరోగ్య సురక్షలో భాగంగా ఈనెల 30వ తేదీ నుంచి స్పెషలిస్ట్ డాక్టర్లతో ప్రతి గ్రామం, పట్టణంలో హెల్త్ క్యాంపులు నిర్వహిస్తారు. హెల్త్ క్యాంప్‌ల నిర్వహణ షెడ్యూల్ కు అనుగుణంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో సర్వే మొదలైంది. సర్వే పూర్తయిన తర్వాత, మెడికల్ రిపోర్ట్ లు వచ్చిన తర్వాత.. హెల్త్ క్యాంప్ లు నిర్వహిస్తారు. మొత్తం 45 రోజుల పాటు హెల్త్ క్యాంప్ లు జరుగుతాయి. ఏపీలోని 10,032 వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లు, 500కు పైగా పట్టణ ఆరోగ్య కేంద్రాలను కవర్ చేసేలా ఈ క్యాంప్ లు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి. ప్రతి క్యాంప్ లో నలుగురు స్పెషలిస్ట్ వైద్యులు అందుబాటులో ఉండి ప్రజలుకు వైద్య సేవలు అందిస్తారు. మెరుగైన వైద్యం అవసరం ఉన్న వారి లిస్ట్ తీసి.. వారిని దగ్గరలోని ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆస్పత్రులకు రిఫర్ చేస్తారు. ఆరోగ్య సురక్ష ద్వారా.. ఇప్పటి వరకూ వ్యాధి నిర్ధారణకు వెళ్లనివారికి ఉపయోగం ఉంటుంది. అదే సమయంలో పరీక్షలకోసం ఇల్లు దాటి బయటకు రాలేనివారికి కూడా ఉపయోగం ఉంటుందని అంటున్నారు. బాగానే ఉంది కానీ.. ఆరోగ్య సురక్ష పేరుతో ప్రజల వద్ద ప్రభుత్వ సిబ్బంది అదనపు వివరాలు సేకరించడమేంటని ప్రశ్నిస్తున్నారు కొందరు. వైద్య పరీక్షల వరకు ఓకే కానీ.. పథకాల వివరాలను కొంతమంది అడుగుతున్నారని చెబుతున్నారు. ఆ వివరాలతో సీక్రెట్ సర్వే చేపడుతున్నారనేది టీడీపీ నేతల అనుమానం. ఆరోగ్య సురక్ష పూర్తయ్యేలోగా.. ప్రజల మూడ్ ఏంటనేది ప్రభుత్వం నేరుగా తెలుసుకునే అవకాశముందనేది కాదనలేని విషయం. వాలంటీర్లు వెళ్లి ప్రభుత్వ పథకాల విషయంలో సంతృప్తిగా ఉన్నారా అంటే.. లేకపోయినా ఉన్నామని చెప్పేందుకు అవకాశముంది. అదే వైద్య సిబ్బంది అడిగితే.. తటస్థులు తమ అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టినట్టు చెబుతారు.

# రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక..!



## అధ్యక్షులుగా గౌరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా వెంకటరమణ చౌదరి ఏకగ్రీవ ఎన్నిక

## కార్యదర్శి -2, ఉపాధ్యక్షులు, కోశాధికారి పదవులకు ఎన్నికలు



**మిర్యాలగూడ , మన సాక్షి:**

మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ 2023 -25 పాలకవర్గం ఎన్నికలు ఉత్కంఠ భరితంగా ఆదివారం అసోసియేషన్ భవనంలో జరిగాయి. రైస్ మిల్లర్స్ అధ్యక్షులుగా గౌరు శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శిగా వెంకటరమణ చౌదరి ఏకగ్రీవంగా ఎన్నిక కాగా కార్యదర్శి -2, ఉపాధ్యక్షులు, కోశాధికారి పదవులకు ఎన్నికలు నిర్వహించారు.

రైస్ మిల్లర్స్ అధ్యక్షులుగా గౌరు శ్రీనివాస్ పేరును రాష్ట్ర మిల్లర్స్ ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్ ప్రతిపాదించగా డాక్టర్ బండారు కుశలయ్య బలపరిచారు. నామినేషన్ల సమయం ముగిసే వరకు ఏ ఒక్కరు అధ్యక్ష స్థానానికి పోటీ చేసేందుకు ముందుకు రాకపోవడంతో గౌరు శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా వెంకటరమణ చౌదరి ఒక్కరే నామినేషన్ వేయడంతో ఏకగ్రీవంగా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్ష పదవికి ముగ్గురు వెంకటేశ్వర్లు , గుడిపాటి శ్రీనివాస్, గంట సంతోష్ రెడ్డిలు. పోటీ చేయగా గుడిపాటి శ్రీనివాస్ పై 05 ఓట్ల మెజార్టీతో సంతోష్ రెడ్డి ఉపాధ్యక్షులుగాఎన్నికయ్యారు. కార్యదర్శి (2) పదవికి రంగాలింగయ్య, మా శెట్టి శ్రీనివాస్, గుడిపాటి అప్పారావు, పోటీ చేయగా మా శెట్టి శ్రీనివాస్ పై 27 ఓట్ల మెజార్టీతో రంగ లింగయ్య ఎన్నికయ్యారు. కోశాధికారిగా పైడిమరి సురేష్, చిల్లంచర్ల శ్రీనివాస్ పోటీ చేయగా పైడిమరి సురేష్ పై చిల్లంచర్ల శ్రీనివాస్ 21 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 10 మంది కార్యవర్గ సభ్యుల కోసం 35 మంది అభ్యర్థులు పోటి పడగా డ్రా పద్ధతిలో 10 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నిక చేశారు.కార్యవర్గ సభ్యులుగా గౌరు శంకర్ రావు , రాయిని శ్రీనివాస్, బూరుగు సత్యనారాయణ, పబ్బతి కర్ణాకర్ రావు, పైడిమరి రంగనాథ్, వెన్నె వెంకట కాశి రామారావు, ఓరుగంటి సత్యనారాయణ, గార్లపాటి శ్రీనివాస్, గార్లపాటి మధు, ఓరుగంటి రమేష్ లు ఎన్నికయ్యారు.ఎన్నికల అధికారిగా డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ పందిరి రవీందర్ వ్యవహరించారు. మిల్లర్స్ ఎన్నికల్లో 85 మంది తమ ఓటు హక్కునువినియోగించుకోవలసి ఉండగా నలుగురు విదేశీ పర్యటనలో ఉండడంవల్ల 81 మంది తమ ఓటు హక్కునువినియోగించుకున్నారు.ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్ జిల్లా నాయకులు డాక్టర్ బండారు కుశలయ్య, రేపాల మధుసూదన్ రేపాల అంతయ్య, గార్లపాటి ధనమలయ్య తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ విగ్రహాల వద్ద ఎమ్మెల్యే భాస్కరరావు ప్రత్యేక పూజలు

**మిర్యాలగూడ , సెప్టెంబర్ 24, మన సాక్షి :**



వినాయక చవితి సందర్భంగా నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ, మరియు తాల్లగడ్డ లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన అన్నదానం కార్యక్రమాల్లో శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు భక్తులకు అన్న వితరణ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, బి.ఆర్.ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు బాసాని గిరి, కౌన్సిలర్లు కుర్ర చైతన్య, బంటు రమేశ్, వార్డ్ అధ్యక్షులు యర్రబోతు సంజీవ రెడ్డి, నునే రవి కుమార్, షైక్ నాగుల్ బాబా, కంచరకుంట్ల నవీన్ రెడ్డి, పజ్జూరి సైదులు, బంటు మణి కుమార్, ఖలీల్, హరీష్, సుదర్శన్, అల్లంపల్లి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు..

# ఊరు బయట హనుమాన్ మందిరం వద్ద మహా అన్నదానం..

## - బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజలు

**కంగ్టి, సెప్టెంబర్ 24, మన సాక్షి :-**



సంగారెడ్డి జిల్లా నూతన తడ్కల్ మండల కేంద్రంలో పాతబస్తీ ఊరు బయట హనుమాన్ మందిరం వద్ద 7వ రోజు ఆదివారం రాత్రి బొజ్జ గణపయ్య ఘనంగా పూజలు అందుకున్నారు. ఈ మేరకు గ్రామస్తులు బంజ చంద్రకాంత్ దంపతులు కలిసి అభిషేకం పూజలు చేశారు. అనంతరం బంజ మారుతి అన్నదానం ప్రసాదాన్ని వితరణ చేశారు. అనంతరం మహిళలు యువకులు కోలాటాలు ఆడారు.
ఈ కార్యక్రమంలో గణేష్ మండలి సభ్యులు, బంజ గుండప్ప, సాయి, మంగళి సాయిలు, విఠల్, సిద్దుల కళ్యాణ్, మంగలి శంకర్, బంజ రామప్ప, తట్టి చందర్, మంగలి హనుమాన్లు , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్కీములపై 'కాంగ్రెస్' విస్తృత ప్రచారం

**కనగల్ సెప్టెంబర్ 24, మన సాక్షి:**



గ్యారంటీ స్కీములపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం కనగల్ మండలం జి.యడవల్లి గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇంటింటికి తిరిగి 6 గ్యారెంటీ స్కీం కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. గ్రామంలో చేపట్టిన ఇంటింటి ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనూప్ రెడ్డిలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం 6 గ్యారంటీ స్కీములను కచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని అన్నారు. గృహలక్ష్మీ పథకం కింద నిరుపేదలు ఇల్లు కట్టుకునేందుకు రూ. 5 లక్షలు, రూ 500 కే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం, రూ. 2 లక్షల వరకు రైతు రుణమాఫీ, విద్యార్థులకు కోచింగ్ ఫీజులు తదితర ఉచిత పథకాలను ప్రభుత్వం ప్రజలకు అందివ్వనున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మోసపూరిత హామీలతో పాలన సాగిస్తుందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయడం లేదని ధ్వజమెత్తారు. ప్రతి గ్రామంలో అర్హులకు డబల్ బెడ్ రూమ్ ఇళ్లు, దళితులకు మూడు ఎకరాల భూమి, నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పి సీఎం కేసీఆర్ ప్రజలను మోసం చేసిండని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజలు గమనించి కేసీఆర్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి గెలిపిస్తే ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయడం జరుగుతుందని అన్నారు. నల్గొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. రానున్న ఎన్నికల్లో నల్గొండ నియోజకవర్గం నుంచి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఐదోసారి ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కనగల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కూసుకుంట్ల రాజురెడ్డి, సైదులు, నరేష్, విజయ్, నరేందర్, శివ, పరమేష్, రాములు, లింగయ్య, రవి, నాగరాజు, సిహెచ్. సైదులు తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎం , కాంగ్రెస్ నుంచి టిఆర్ఎస్ లో భారీగా చేరిక..!

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 24 , మన సాక్షి:**

మిర్యాలగూడెం నియోజకవర్గం లోనివేములపల్లి మండలం రావులపెంట గ్రామం నుంచి కాంగ్రెస్, సి.పి.యం పార్టీలకు చెందిన వార్డ్ మెంబర్ల తో సహా 200 మంది కార్యకర్తలు ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేములపల్లి మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, సర్పంచ్ దొంతిరెడ్డి వెంకట్ రెడ్డి, వేములపల్లి మండల యువజన అధ్యక్షులు పిండి సతీష్ రెడ్డి అధ్వర్యంలో టిఆర్ఎస్ లో చేరారు. పార్టీలో చేరిన వారికి రాజ్య సభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు గులాబీ కండువా కప్పి పార్టీ లోనికి స్వాగతించారు. చేరిన వారిలో (శీలం సైదులు, యట నాగమ్మ, రేవెల్లి రామచంద్రు, శీలం లింగయ్య, మద్దుల రవి, ఉత్తెర్ల లింగయ్య, దొంతిరెడ్డి రాంరెడ్డి, దొంతిరెడ్డి కృష్ణ రెడ్డి, ఉత్తెర్ల శ్రీను, బచ్చలకురి సైదులు) తదితరులు ఉన్నారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ ప్రతి ఇంటికీ సంక్షేమం అందిస్తూ ప్రతి ముఖంలో ఆనందం నింపుతున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కే.సీ.ఆర్ కే దక్కుతుంది అని అన్నారు. దేశం లో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేస్తోంది అని అన్నారు. కే.సీ.ఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల ద్వారా రావులపెంట గ్రామానికి ఇప్పటి వరకు 48 కోట్ల 26 లక్షల 50 వేల 983 రూపాయల మంజూరు అయ్యాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ తిప్పన విజయసింహ రెడ్డి, రైతు బంధు సమితి జిల్లా అద్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మిర్యాలగూడ మండల పార్టీ అద్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్, ఎం.పీ.టీ.సీ నంద్యాల శ్రీరాం రెడ్డి, రైతు సమన్వయ సమితి అద్యక్షులు కందుల నాగిరెడ్డి, గ్రామ శాఖ అద్యక్షులు సందన బొయిన చంద్రయ్య, మాలవత్ రవీందర్ నాయక్, వల్లపుదాసు వెంకటేశ్వర్లు, నిడుగొండ రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణా యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాదా

**వేములపల్లి సెప్టెంబర్ 24 మన సాక్షి**





వేములపల్లి మండల కేంద్రంలో శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ కృష్ణా యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. పూజ కార్యక్రమాల అనంతరం అన్నప్రసాద దాతలు సాధు వెంకయ్య జ్ఞాపకార్థం కుమారులు సాధు కృష్ణమూర్తి, కుటుంబ సభ్యులు,మరియు సాధు నరేందర్ కుటుంబ సభ్యులు అన్నప్రసాదా కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో జడ రాములు యాదవ్,నాగవెల్లి శంకర్,అల్లాని వెంకయ్య,రేపాల ఆనంద్,నాగవెల్లి మధు,జడ శ్రీనివాస్ శ్రీకృష్ణ యూత్ సభ్యులు, మహిళలు ,భక్తులు, గ్రామ ప్రజలు, పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



# గణేష్ ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి

**సూర్యాపేట సెప్టెంబర్24 మనసాక్షి**

గణేష్ నవరాత్రులను భక్తిశ్రద్ధలతో శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని భానుపురి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు అనంతుల కృపాకర్ తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని హైటెక్ బస్టాండ్ వెనుక గల శ్రీ శ్రీనగర్ లో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 27న గణేష్ నిమజ్జోత్సవాన్ని శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. గణేశుని దీవెనలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భానుపురి గణేష్ ఉత్సవ సమితి సభ్యులు రంగరాజు రుక్మారావు, గండూరి రమేష్, మాజీ లింగమంతుల స్వామి దేవాలయం చైర్మన్ మద్ది శ్రీనివాస్ యాదవ్, నాయకులు బడుగుల శ్రీనివాస్ యాదవ్, తన్నీరు వాసుదేవ్, శ్రీశ్రీ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు బచ్చు పురుషోత్తం, గడగోజు జయరాం,
ప్రగడ సుదర్శన్ రావు, గెల్లా శ్రీనివాసరావు, ప్రగడ సుధాకర్, రంగు ముత్యం రాజు బైరు విజయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలను అడ్డుకున్న అధికారులు

**మర్రిగూడ సెప్టెంబర్ 24 మనసాక్షి:**



మర్రిగూడ మండల కేంద్రం లోనిచౌరస్తాలో ఈదులకంటి లింగస్వామి 484 గజాలలో కమర్షియల్ కాంప్లెక్స్ మరియు మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపట్టాడు. గ్రామపంచాయతీ పర్మిషన్ G+2తీసుకొని అక్రమంగా మూడో అంతస్తు నిర్మాణం చేపట్టాడు.
రెండంతస్తులకు పర్మిషన్ తీసుకుని మూడవ అంతస్తు నిర్మాణం మొదలుపెట్టడం జరిగింది. ఇది అధికారుల దృష్టికి రాగాఎంపీఓఎండి.యూసుఫ్ఆ బిల్డింగ్ సందర్శించి నిర్మాణాన్ని అడ్డుకున్నారు. మూడో అంతస్తుకు పర్మిషన్ లేనందున నిర్మాణము చేపట్ట రాదని. నోటీసులు జారీ చేశారు.ఈ నిర్మాణానికి పర్మిషన్ వస్తేనే నిర్మించాలని ఆ ఇంటి యజమానికి సూచించారు



# బుగ్గబావిగూడెం గణేష్ యూత్ అధ్వర్యంలో అన్నదానం

**వేములపల్లి సెప్టెంబర్ 24 మన సాక్షి**

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం గణేశ్ మండపం వద్ద అన్నదాన నిర్వహించి. గణేష్ విగ్రహ వద్ద ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని బుగ్గబావిగూడెం గ్రామంలో గణపతి మండపం వద్ద గణేష్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. సహకరించిన దాతలు బుర్రి వెంకటరెడ్డి, చల్ల వెంకట్రెడ్డి, మోదుగు ప్రభాకర్ రెడ్డి, గుండ్ల వెంకటరెడ్డి, ఇట్టి అన్నదాన కార్యక్రమంలో గణేష్ యూత్ కమిటీ సభ్యులు రేఖ సురేష్, మాచనబోయిన రాంబాబు, జల్లాల సురేష్, మాసిన బోయిన నరేష్, మాచన బోయిన రమేష్, కడారి సతీష్, గంట శంకర్, కంచర్ల సాయి, స్థానిక నాయకులు మచనబోయిన కృష్ణమూర్తి, కేతనపల్లి శ్రీనివాసరెడ్డి, అని రెడ్డి వెంకట్ రెడ్డి, పాల్వాయి సుధాకర్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ సంక్షేమ హాస్టల్ లో అవినీతిపై కలెక్టర్ స్పందించాలి

**దేవరకొండ సెప్టెంబర్ 24 మనసాక్షి :**




భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ
దేవరకొండ డివిజన్ పరిధిలోని ఎస్సి హస్టళ్ళు అవీనితి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారాయి. అన్నారు. నియోజకవర్గం లో ఎస్సీ హస్టళ్ళ లో విద్యార్థుల సంఖ్య కు హెచ్ డబ్ల్యు లు చేసే మెస్ చార్జీలకు చాలా వ్యత్యాసం ఉంది.తక్షణమే ప్రభుత్వ ఆదాయాన్ని నష్టం కలిగించుకుంటూ ఇష్టానూసారంగా చేస్తున్నారు.ఇట్టి విషయం పై ఎస్ సి డి డి స్పందించకపోవడం చాలా బాధాకరమన్నారు.
ఏ ఎస్ డబ్ల్యూ ఓ నిర్వాకంతో సూర్యపేట జిల్లా నుంచి అక్రమ డిప్యూటేషన్ ద్వారా వచ్చిన నిడమానూరు ఎస్సీ , బాలుర హెచ్ డబ్ల్యూ ఓ. కు 4హస్టళ్ళ ఇన్ చార్జి ఇచ్చారు.
సూర్యాపేట జిల్లా మంతపల్లి మండలం లో పనిచేస్తున్న హెచ్ డబ్ల్యు ఆరోగ్య సమస్య వుంది అని నల్లగొండ జిల్లా నిడమానూరు మండలం కేంద్రాంలో వున్న ఎస్సీ బాలుర హాస్టల్ కి డిప్యూటేషన్ ద్వారా వచ్చారు. ఇతని ఆరోగ్య సమస్య వుంది అని తెలిసి కూడా నల్లగొండ పట్టణ కేంద్రంలో ఉన్న ఎస్సీ హాస్టళ్లు ను అదనంగా మరో 3హస్టళ్ళు ఇన్ చార్జి గా ఇవ్వడం జరిగింది. గతంలో ఈ హెచ్ డబ్ల్యు ఓ మంతపల్లి లో చేసిన విషయాలను కూడా పరిగణనలోకి తీసుకోకుండా ఎస్ సి డి డి ఏవిధంగా వ్యవహరిస్తారు.అంటే ఎస్సీ సంక్షేమ హాస్టళ్లు ను పక్కదారి పట్టిస్తూ విద్యార్థుల కు నాసిరకం అయిన భోజనం అందిస్తున్నారు. గత కొద్ది రోజులుగా విద్యార్థులకు నీళ్ళచారు , మజ్జిగ లో ఎక్కువ వాటర్ పోసి పెడుతున్నారు. ఇంచార్జ్ హెచ్ డబ్ల్యు ఓ ఎప్పుడూ వచ్చి పోతరో తెలియదు. ఏ ఎస్ డబ్ల్యూ ఓ , ఎస్సీ డీడీ గారి కి ఎస్ఎఫ్ఐ సూటి ప్రశ్న నల్లగొండ జిల్లా కేంద్రానికి సూర్య పేట జిల్లా నుండి డిప్యూటేషన్ రాగానే ఆరోగ్య సమస్య పరిష్కారం అయ్యిందా అని ప్రశ్నించారు.నిడమనూర్ మండల కేంద్రము లో రెగ్యులర్ హాస్టల్ కి నల్లగొండ కి సుమారు 40కి.మి దూరం కావున ఏ ఒక్క హాస్టల్ విద్యార్థుల కు అందుబాటులో ఉండని పరిస్థితి విద్యార్థులు వారి సమస్యలు ఎవరికి చెప్పాలి అని అర్థం గాని సందిగ్ధంలో వున్నారు. కావునా తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి పేద మధ్యతరగతి దళిత విద్యార్థులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. లేని పక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళనలకు పిలుపునివ్వడం జరుగుతుందని హెచ్చరించారు

## న్యాయపరమైన అడ్డంకులను తొలగించుటకు ప్రభుత్వమే చొరవ చూపాలి.

**సూర్యాపేట సెప్టెంబర్24 మనసాక్షి**




బదిలీలు పదోన్నతుల న్యాయపరమైన అడ్డంకులను తొలగించుటకు ప్రభుత్వమే వెంటనే చొరవ తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కే జంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఆదివారం సూర్యాపేట టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన పెన్పహాడ్ మండలం ప్రాథమిక పాఠశాల సింగారెడ్డి పాలెం ప్రధానోపాధ్యాయరాలు జలగం కవిత గారి సంస్మరణ సభ , టీఎస్ యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి ఆరు లక్షల రూపాయల చెక్కు పంపిణీ కార్యక్రమం జిల్లా కార్యదర్శి ఎం వెంకన్న అధ్యక్షతన టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగింది .ఈ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మల్టీ జోన్ -2 బదిలీలు పదోన్నతుల విషయంలో ఏర్పడిన న్యాయపరమైన అడ్డంకులను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి బదిలీలు పదోన్నతులను షెడ్యూల్ ప్రకారం జరిగేలా చూడాలని, అదేవిధంగా ఈ షెడ్యూల్ లోనే పండిట్, పీఈటి పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు మాట్లాడుతూ టీఎస్ యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ నిధిలో సభ్యులుగా చేరి అకాల మరణం చెందిన బాధిత కుటుంబాలకు టీఎస్ యుటిఎఫ్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ రాజశేఖర్ రె డ్డి ,రాష్ట్ర కోశాధికారి జి నాగమణి ,టి ఎస్ ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బి కొండయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ మహేష్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్ సోమయ్య ,ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్ ,రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు జే యాకయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కే అ రుణ భారతి, జిల్లా కోశాధికారి జి వెంకటయ్య ,జిల్లా ఎఫ్ డబ్ల్యూఫ్ కన్వీనర్ బి పాపిరెడ్డి, జిల్లా కార్యదర్శులు వి.రమేష్, బి ఆడం జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పి అనిల్ కుమార్, సిహెచ్ రమేష్, జిల్లా మహిళా కమిటీ కన్వీనర్ జే క్రాంతి ప్రభ, జిల్లా అకాడమిక్ కన్వీనర్ ఆర్ శీను , పెన్పాడు మండల అధ్యక్షుడు బీ రాంజీ ప్రధాన కార్యదర్శి బి రమేష్, కే గోపి, విజయ్ కుమార్ , ఎస్ లింగయ్య, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ సారు జర నన్ను పట్టించుకోండ్రి

**వేములపల్లి,సెప్టెంబర్ 24, మన సాక్షి:-**



నన్నెవరూ పట్టించుకోవడంలేదని భీమవరం సూర్యాపేట రోడ్డు ఆవేదన వ్యక్తం చేస్తుంది. ప్రజల ను సురక్షితంగా గమ్యానికి చేర్చాల్సిన నేనే కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వలన ప్రజల ప్రాణాలు తీయాల్సి వస్తుందని రోడ్డు గోస పడుతుంది .గత కొన్ని సంవత్సరాలుగా రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. వీటిలో భాగంగా కల్వర్టులు నిర్మించకపోగా, ఈ కల్వర్టులు ప్రమాదకరంగా మారాయి.ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణిస్తున్నామని ప్రయాణికులు వాపోతు న్నారు. వేములపల్లి మండల పరిధిలోని సల్కునూరు పెట్రోల్ బంక్ దగ్గర ప్రమాదకరంగా రోడ్డుపై గుంతలు పడ్డాయి. రహదారిపై నిత్యం వేల సంఖ్యలో వాహనాలు ప్రయాణం చేస్తూ ఉంటాయి. ఏళ్లు గడుస్తున్నా నేటి వరకు పూర్తి కాకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చినుకు పడితే చిత్తడిగా మారే పరిస్థితి ఏర్పడింది. వర్షం వస్తే చెరువును తలపించే విధంగా గుంటలు పడ్డాయి. ఇటీవల కురిసిన వర్షానికి గుంటలు నిండి చెరువులను తలపిస్తున్నాయి. గోదాం వద్ద ఉన్న కల్వర్టు ప్రమాదకరంగా మారింది. వర్షం కురిసినప్పుడు గుంట నిండా నీళ్లు నిలవడంతో వాహనాదారులు ఎటు వెళ్ళాలో తెలియక ప్రమాదానికి గురవుతున్నారు. రోడ్డు ఇరువైపులా గుంతలు తీసి.... సూచికలు పెట్టడం మర్చిపోయారు.దీంతో పలు ప్రమాదాలు కూడా జరిగాయి. ఎదురుగా వాహనం వస్తే.. మరో వాహనం పక్కకు ఆపుకునే పరిస్థితి ఏర్పడింది. వెంటనే అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టి కల్వర్ట్ నిర్మించి తారును వేయాలని ప్రయాణికులు కోరుతున్నారు .

## అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

**మిర్యాలగూడ టౌన్,సెప్టెంబర్ 24, మన సాక్షి:**



మిర్యాలగూడ పట్టణంలోని అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు అధికారులను ఆదేశించారు. ఆదివారం పట్టణంలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, మినీ రవీంద్ర భారతి, వైకుంఠ ధామం, సంత్ సేవలాల్ భవన్, మహాత్మ జ్యోతిబాపూలే భవనం, అంబేద్కర్ భవన నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, పబ్లిక్ హెల్త్ ఎస్.ఈ వెంకటేశ్వర రావుతో కలిసి పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అక్టోబర్ మొదటి వారంలో మిర్యాలగూడ నియోజకవర్గం పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నట్టు తెలిపారు. మిగిలి ఉన్న నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చెన్నయ్య, మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్ రావు, మండల రైతు బంధు సమితి అధ్యక్షులు గడగోజు ఏడుకొండలు, సర్పంచ్ అశోక్ రెడ్డి, రవీందర్ నాయక్, ఎమ్మార్వో గణేష్, శ్రీ సాయి లక్ష్మి, ఏఈ రాంబాబు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ మహాసభలను జయప్రదం చేయండి




**దేవరకొండ సెప్టెంబర్ 24 మనసాక్షి:**

అఖిల భారత విద్యార్థి సమాఖ్య( ఏఐఎస్ఎఫ్) జాతీయ మహాసభలు సెప్టెంబర్ 28 నుండి అక్టోబర్ 1వరకు బీహార్ రాష్ట్రం బెగుసరాయిలో జరిగే మహాసభలను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు పిలుపునిచ్చారు. ఆదివారం నాడు దేవరకొండ పట్టణం లోని పల్లా పర్వత్ రెడ్డి భవన్లో ఏఐఎస్ఎఫ్ దేవరకొండ డివిజన్ కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగింది
ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు మాట్లాడుతూ.దేశ భవిష్యత్ తరగతి గదుల్లో రూపుదిద్దుకొంటుందని ప్రముఖ విద్యావేత్త కొఠారి చెప్పారు. కాని మన దేశ విద్యా భవిష్యత్ ప్రపంచ బ్యాంక్, వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ డబ్ల్యూ.టి.ఓ. రిలయన్స్, అదాని ఒప్పందాల్లో వారి కనుసన్నల్లో నడుస్తూ విద్యార్థులను సామ్రాజ్యవాదులకు బానిసలుగా తయారు చేస్తున్నారనిఅన్నారు . ఈ విద్యా వ్యవస్థ ప్రక్షాళన కోసం సమస్యల వలయంలో ఉన్న భారతదేశ విద్యా వ్యవస్థకు శస్త్ర చికిత్స చేసి దిశ నిర్దేశం చేయాడానికి సెప్టెంబర్ 28 నుండి అక్టోబర్ 1 వరకు బెగుసరాయ్. బీహార్ రాష్ట్రంలో 30వ %×% మహసభలు వేదిక కానున్నాయి. ఈ మహాసభలు విదేశీ ప్రతినిధులతో పాటు దేశంలోని 29 రాష్ట్రాల నుండి ఎంపిక చేయబడిన 1000 మంది విద్యార్థి ప్రతినిధులు, ప్రతిష్టాత్మకంగా జరిగే ఈ మహాసభలకు విద్యారంగం, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో ప్రముఖులైన మేధావులు పాల్గొనబోతున్నారు.ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు సూరిగి వినయ్, బొడ్డుపల్లి అర్జున్,కోశాధికారి వట్టెపు శివకుమార్, సహాయ కార్యదర్శి ఎనిమల సాయి, నాయకులు పొలాగోని శ్రీశైలం,అరవింద్,మహేష్,మధు, భాను, పవన్, రమేష్ ,శివ,ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు



## ఎన్నికలో కమ్యూనిస్ఠుల పాత్ర కీలకం
## ప్రజా సమస్యలపై ఇంటింటికి సీపీఎం

**మిర్యాలగూడ టౌన్, సెప్టెంబర్ 24, మన సాక్షి:**

రానున్న ఎన్నికల్లో కమ్యూనిస్టుల పాత్ర కీలకమని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న తెలంగాణ ఎన్నికల్లో కమ్యూనిస్టులు కీలకంగా వ్యవహరిస్తారని చెప్పారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నామని, ప్రజలు కమ్యూనిస్ఠుల పట్ల విశ్వాసంగా ఉన్నారని చెప్పారు. సమస్యలపై జరుగుతున్న పోరాటాలకు ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్నారని చెప్పారు. ఎన్నికల ముందు బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందని వాటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం అయ్యిందని ఆరోపించారు. రాష్ట్రంలో బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు కలిసిపోయాయని తమ ఆధిపత్యాన్ని పాకులాడుతున్నాయని విమర్శించారు. ప్రజలను పక్కదోవ పట్టించేందుకు ఈ రెండు పార్టీలు ప్రయత్నిస్తున్నాయన్నారు. మాటలతో ప్రజలను మభ్యపెడుతున్న ప్రభుత్వాలను ఈ ఎన్నికలో ఓడించి బుద్ధి చెప్పాలన్నారు. ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు త్వరలో ఇంటింటికి సీపీఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో ప్రతి ఇంటికి వెళ్లి పాలకుల విధానాలు వివరించి ప్రజల్లో చైతన్యం తీసుకొస్తామన్నారు. ప్రజా సమస్యలను గుర్తించి క్షేత్రస్థాయిలో పోరాటాలు చేసి పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా పని చేయలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘ జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు గాదె పద్మ, జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగా రెడ్డి, రేమిడల పరుశురాములు, వినోద్ నాయక్, నాయకులు రొండి శ్రీనివాస్, దయనంద్, సైదులు, ఊర్మిల, కరిమున్నిసా, ఎర్ర నాయక్, ఖాజా మొయినోద్దీన్, దేవయ్య, పిల్లుట్ల సైదులు, కోటిరెడ్డి,పతని శ్రీను,చిరుమళ్ల బిక్షం,వెంకట్ రెడ్డి,మల్లయ్య, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



## అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న

**చివ్వెంలా సెప్టెంబర్ 24 మనసాక్షి**

వినాయక చవితి సందర్భంగా గుంజలూరు గ్రామంలో శ్రీరామ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమం కొనకంచి రాము గ్రామ పెద్దలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు సుంకరీ హనుమంతరావు కమిటీ సభ్యులు లింగయ్య .ప్రవీణ్.వెంకటేష్, అశోక్, నరసింహారావు, హరీష్, వినోద్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## బిజెపి నుండి బిఆర్ఎస్ లోకి చేరికలు



**మర్రిగూడ సెప్టెంబర్ 24 మనసాక్షి:**

మర్రిగూడ మండలకేంద్రంలోని మేటిచందాపూర్ గ్రామంలోబీజీపీసీనియర్ నాయకులు దొడ్డి శ్రీను. గిరి లింగయ్య. రాష్ట్రములో కెసిఆర్ గారు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై. మునుగోడు ఎమ్మెల్యేకూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బి ఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమములో నామాపురం ఎంపీటీసీ ఊరిపక్క నగేష్. మాజీ సర్పంచ్ చెరుకు లింగం గౌడ్. గ్రామ శాఖ ఐతగోని అశోక్. గుల్లి నర్సింహా. ఏరుకొండ లింగం. పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి..

**చింతపల్లి. సెప్టెంబర్ 24 మన సాక్షి.**

హైదరాబాద్ నాగార్జునసాగర్ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి అక్కడ ఎక్కడ మృతి చెందిన సంఘటన మాల్లో చోటుచేసుకుంది.వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా మాడుగుల మండల పరిధిలోని నర్సాయపల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి హైదరాబాదు నుండి మాల్ వైపు మోటార్ బైక్ పై ప్రయాణిస్తూ ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి ఒక్కసారిగా రోడ్డు పక్కన ఉన్న ఎన్ఆర్ఈజీఎస్ ఉపాధి హామీ రాతి బోర్డును బలంగా ఢీకొట్టడంతో యాచారం మండల పరిధిలోని మాల్ సమీపంలో గల ఎస్ ఆర్ ఎస్ పెట్రోల్ బంక్ సమీపంలో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. దీంతో పైకి పై ప్రయాణిస్తున్న నరసాయిపల్లి గ్రామ నివాసకి తలకు తీవ్రమైన గాయాలయ్యాయి. సంఘటన విషయం తెలుసుకున్న యాచారం మండల పోలీసులు ప్రమాదస్థలికి చేరుకొని 108 ద్వారా హైదరాబాద్ తరలించేందుకు ప్రయత్నించారు. దీంతో అప్పటికే ఆ వ్యక్తి మృత్యువుడిలోకి చేరుకున్నాడు.మృతుని పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. యాచారం మండల పోలీసులు మృతుని తాలుక వివరాలు సేకరిస్తున్నారు.



## మెలియాపుట్టిలో అన్నదానం

**పాతపట్నం. సెప్టెంబర్ 24 మన సాక్షి.**

శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గం మెలియాపుట్టి మండల కేంద్రంలో శ్రీ వరసిద్ధి వినాయక నవరాత్రుల ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు
ఈ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. దాదాపు 2000 మంది వరకు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రత్యేక ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు పొట్నూరు సతీష్ ,కామేశ్వరరావు ,దున్న కూర్మారావు స్వామి , రాజారావు స్వామి తెలిపారు.

# దేవరకొండ కిల్లా పై కాంగ్రెస్ విజయ జెండా.....

## ఎంపీపీ కొందూరు భవాని పవన్ కుమార్..

చింతపల్లి. సెప్టెంబర్ 24 మనసాక్షి.



రాబోయే ఎన్నికల్లో దేవరకొండ ఖిల్లా పై కాంగ్రెస్ విజయ జండా ఎగరవేయడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చింతపల్లి ఎంపీపీ కొందూరు భవాని పవన్ కుమార్ అన్నారు. ఆదివారం చింతపల్లి మండల పరిధిలోని కురుమేడు గ్రామంలో వివిధ గ్రామాల నుండి పలు పార్టీలకు రాజీనామా చేసి దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావతు బాలు నాయక సమక్షంలో సుమారు 200 మంది కార్యకర్తలు బీఆర్ఎస్, బిజెపి పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కురుమేడ్ ఎక్స్ రోడ్ పై గల భాగ్యమ్మ ఫంక్షన్ హాల్ లో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరికల కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కొందూరు భవాని పవన్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ఎంతోమంది నిరుద్యోగ యువతీ యువకులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని వారి శాపం ఊరికే పోదు అన్నారు, ఆనాడు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను ముఖ్యమంత్రి కేసీఆర్ తుంగతులోకి రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగిస్తున్నారని తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణ మాట ఏమిటో కానీ అప్పుల తెలంగాణగా మారిందని వారు ఆవేదనతో పరిచారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి తప్ప ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో అభివృద్ధి శూన్యమన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఒక ఉత్తర తెలంగాణ ప్రాంతంలోనే కొన్ని జిల్లాలు అభివృద్ధికి నోచుకున్నాయి కానీ దక్షిణ తెలంగాణలో పూర్తిగా జిల్లాల వెనుకబాటుకు గురయ్యాయి అన్నారు, విద్యార్థుల బలిదానాలపై బలిపీఠం ఎక్కిన ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని అదో గతిపాలు చేశారన్నారు. దేవరకొండ నియోజకవర్గం లోని నక్కలగండి కల్వకుర్తి దిండి ఎత్తిపోతల పథకాలకు బడ్జెట్లో ప్రాజెక్టులకు నిధులు కేటాయించకుండా, ఒక కాళేశ్వరం ప్రాజెక్టుకు మాత్రమే నిధులు కేటాయించి తెలంగాణ రాష్ట్రాన్ని నిలువు దోపిడీ చేశారన్నారు. కుటుంబ పాలతో రాష్ట్రాన్ని మరింత దిగ దార్చారన్నారు." బందుల పేరుతో " కులాలను విడగొట్టి మరోసారి తెలంగాణ ప్రజలను మోసం చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కుట్ర పండుతున్నారన్న. తెలంగాణ ప్రజలు 9 సంవత్సరాలు ఓపిక పట్టారు కానీ, ఇక నీ ఆటలు సాగనివ్వరని అతి త్వరలో ప్రజలే నీకు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగర వేయడం ఖాయమన్నారు. అదే విధంగా నల్లగొండ జిల్లాలో జిల్లాలోని అత్యధిక మెజార్టీతో దేవరకొండ ఖిల్లా పై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, నేరేడు కొమ్ము మండల పార్టీ అధ్యక్షులు కృష్ణ, చందంపేట మండల పార్టీ అధ్యక్షులు బద్యానాయక్, పీఏ పల్లి మండల అధ్యక్షుడు ఎల్లయ్య యాదవ్, చింతపల్లి మండల కార్యనిర్వాక కార్యదర్శి గుండ్లపల్లి నరసింహారెడ్డి, సీనియర్ జిల్లా నాయకులు దొంతం వెంకట నరసింహారెడ్డి, కొండమల్లేపల్లి వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు కాయితి జితేందర్ రెడ్డి, ముచ్చర్ల యాదగిరి, ఎరుకల వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి కొండల్ యాదవ్, సమ్మిడి రవిశంకర్ రెడ్డి, దొంతం రంగారెడ్డి, అంగిరేకుల గోవర్ధన్ ఎస్ శత్రజ్ఞరాజు,నేరటి వెంకటయ్య, మాజీ ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం, మాజీ సర్పంచ్ కురుమేటి బజార్, దొంతం రంగారెడ్డి సీనియర్ నాయకులు చిక్కండ జంగయ్య, గొడ్డటి రమేష్ యాదవ్, పూల్ సింగ్ నాయక్, బోలగోని జంగయ్య గౌడ్, మునుకుంట్ల శేఖర్ గౌడ్, కొప్పుల జంగయ్య గౌడ్, నేనావత్ గుండె నాయక్, అనంతుల రామకృష్ణ గౌడ్,

అనంతుల జంగయ్య గౌడ్,రవి,శ్రీను,ఉప్పు శేఖర్, ఈరటి బ్రహ్మం, వారాల వెంకటయ్య, ఎలిమినేటి నరసింహ, కాసారం శ్రీనివాస్ ఎల్లంకి రాధా కిషన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా వినాయకుని పూజలు

పెన్ పహాడ్ సెప్టెంబర్ 24 మన సాక్షి



మండలంలోని వివిధ గ్రామాలలో నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆయా మండపాల వద్ద భక్తులు ఉదయం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి శాస్త్రృత్వంగా పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గాజుల మల్కాపురం గ్రామములో సర్పంచ్ బండి ధనమ్మ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సొంటి ఆంజనేయులు దంపతులు, గుండు అంజయ్య దంపతులు, ఎరగాని జానకి రాములు దంపతులు, వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బండి మధుసూదన్ రెడ్డి, దేవి రెడ్డి సైదిరెడ్డి, శ్రీదేవి ,బెల్లంకొండ డాంగే ,లింగారెడ్డి, రవీందర్ రెడ్డి ,వరకాల అంజయ్య, సుందరా చారి, బెల్లంకొండ అంజయ్య, ఉపేంద్ర ,మంగమ్మ తదితరులు పాల్గొన్నారు



# అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

మర్రిగూడ సెప్టెంబర్ 24 మన సాక్షి:

మర్రిగూడ మండల కేంద్రంలోని సరం పేట గ్రామపంచాయతీ పరిధిలోని గర్నగడ్డలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో ఏర్పాటుచేసిన డా. బి ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మరియు రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ వేద రజిని సాయిచంద్ ఆవిష్కరించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్-3 ద్వారానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సహకారం అయిందన్నారు. ఆయన ఆలోచనలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా కెసిఆర్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు తెలంగాణ రాష్ట్ర సెక్రటేరియట్ కు కూడా డాక్టర్ అంబేద్కర్ పేరు పెట్టారని పేర్కొన్నారు.

సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ వేద రజిని సాయిచంద్ మాట్లాడుతూ హైదరాబాద్ నడిబొడ్డున రాష్ట్ర ప్రభుత్వం 125 అడుగుల భారీ విగ్రహాన్ని నిర్మించడం కారణమని అన్నారు. రానున్న రోజులలో అంబేద్కర్ విగ్రహం నాన్న శిఖరంగా విరాజిల్లుతుందని పేర్కొన్నారు. దళితులకు ఆర్థిక స్వతంత్ర సాధించడానికి దళిత బంధు పథకం అని చెప్పారు. ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకం పేద ప్రజలను ఆదుకునేవే అన్నారు. ప్రజల కోసమే సాయి చందు ఆటపాట ఉండేదని. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ పేద ప్రజల సంక్షేమ కోసం కృషి చేస్తానన్నారు

ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెనిమల్ల వెంకటమ్మ మధుకర్. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీష్. సమితి మండల కన్వీనర్ బచ్చు రామకృష్ణ. దళిత బంధు డైరెక్టర్ లప్పంగి నరసింహ. మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవీందర్. అధికార ప్రతినిధి గురుపాదం. రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షుడు చిక్కుడు గుండాలు. మహిళా అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ. ఆర్ఎస్ మండల అధ్యక్షులు తోటకూరి శంకర్ యాదవ్. గ్రామ శాఖ అధ్యక్షుడు వర్కాల వెంకటేష్. నాయకులు వెంకటయ్య గౌడ్. నరసింహ. సంగెపు గిరి నేత. విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కులవృత్తులకు ప్రభుత్వం పెద్దపీట -మంత్రి కొప్పుల

## దోభి ఘాట్ నిర్మాణానికి భూమి పూజ

జగిత్యాల ప్రతినిధి,సెప్టెంబర్24,(మన సాక్షి)




జగిత్యాల జిల్లా కేంద్రం మోతె గ్రామం గొల్లపల్లి రోడ్డులో టియుఎఫ్ఐడీసీ నిధులు 2 కోట్ల తో నిర్మించబోయే మోడ్రన్ దోబీ ఘాట్ ను స్థానిక శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ తో కలిసి సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని కుల వృత్తులను కాపాడుకొనేందుకు ఎన్నో పతకాలను ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు చేస్తున్నారని మంత్రి అన్నారు.రజకులకు 250 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రజకులకు హైదరాబాద్ లో మూడు ఎకరాల స్థలం ఇచ్చి ఆత్మ గౌరవం నిలబెట్టారని మంత్రి తెలిపారు.

50 సంవత్సరాలు ఏకంగా పరిపాలించినటువంటి కాంగ్రెస్ పాలకులు వాస్తవం చెప్పాలంటే నిధులను ఎక్కడికి పోయినాయి, అభివృద్ధి ఎందుకు చేయలేదు ఎందుకు ఆలోచన రాలేదనేది మనం అనుకుంటే చాలా ఆశ్చర్యమే అనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో రజకులు, బ్రాహ్మణులు, కుమ్మరి, కమ్మరి, గౌడ చిన్న వర్గాలను గుర్తించి వాళ్ళు కూడా ఆర్థికంగా బాగు చేయాలనేదే మన ముఖ్యమంత్రి యొక్క ఆలోచన అని అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్ ,స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రాజేశం గౌడ్ ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్ మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్ , కమిషనర్ అనిల్ ,ఈఈ సంపత్ ,డిఈ రాజేశ్వర్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ దేశాయ్,మనాల కిషన్, సమిండ్ల శ్రీనివాస్,శివ కేసరి బాబు,రజక సంఘం అధ్యక్షులు శంకర్,జిల్లా మండల రజక సంఘం అధ్యక్షులు నారాయణ, పొచాలు సంఘం సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొనపాకుల సైదులు వర్ధంతి

శాలిగౌరారం సెప్టెంబర్24 మనసాక్షి



దివంగత నాయకులు కొనపాకుల సైదులు 12వ వర్ధంతి కార్య క్రమం ఉట్కూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాలిగౌరారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్ హాజరై సైదులు గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనపాకుల సైదులు.పీడిత ప్రజల శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేసి ప్రజల హృదయం లో స్థిర స్థాయి గా నిలిచారని అన్నారు. సైదులు చేసిన సేవా కార్యక్రమాలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కుర్ర లింగయ్య యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు పాకాల సతీష్,వార్డ్ నెంబర్లు దేనబోయిన కవిత-సైదులు,గుండ్ల వినోద-సైదులు, మాజీ ఎం పి టి సి కోనపాకుల యల్లమ్మ-సైదులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగు రాములు గౌడ్ , బొడ్డు సోమలింగయ్య, రంగు బిక్షం గౌడ్, దేవనబోయిన నాగయ్య, పల్స శ్రీనివాస్ ,పగిడి రామలింగయ్య యాదవ్, రావుల సత్తయ్య,బండారు లక్ష్మయ్య, కోనపాకుల కృష్ణ, కుర్ర సోమయ్య, బుర్రె వెంకన్న, ఎం ఎస్ యు ఐ మండల ఉపాధ్యక్షులు కట్లకుంట్ల రమేష్,యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు విజయ్, యూత్ కాంగ్రెస్ గ్రామ ఉపాధ్యక్షుడు,బోమ్మగోని బాలరాజు,కప్పల వెంకన్న, కుర్ర కర్ణాకర్, కోనపాకుల వెంకన్న,బండారు రాజు, మురారి మధు, గుడిసె సైదులు, రావుల రాజేష్, కోనపాకుల యాదయ్య,పిట్టల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ సీటు పక్కా మార్చాల్సిందే



అనంతగిరి సెప్టెంబర్ 24 మన సాక్షి

అనంతగిరి మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కన్మంత రెడ్డి శశిధర్ రెడ్డి గెస్ట్ హౌస్ నందు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ జెండా మరొకసారి ఎగరాలంటే తప్పనిసరిగా ఎమ్మెల్యే అభ్యర్థిని మార్చాలి అని తెలిపారు. నేను మాత్రం ఈసారి తప్పనిసరిగా ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉంటానని శశిధర్ రెడ్డి తెలిపారు ,ఒకవేళ పార్టీ అభ్యర్థిని మార్చని పక్షంలో ఇక్కడికి వచ్చిన నాయకులు అందరూ ఎన్నికలలో అతనికి మద్దతు పలకమని , శశిధర్ రెడ్డి కి టికెట్ ఇస్తే మేమందరం మద్దతు తెలుపుతామని ఏకగ్రీవంగా తెలపడం జరిగింది

ఈ కార్యక్రమంలో పాల్గొన్న కన్మంత రెడ్డి శశిధర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ మాజీ ఇంఛార్జి, వేనేపల్లి చందర్ రావు మాజీ శాసనసభ్యులు కోదాడ, ఎర్నేని వెంకటరత్నం బాబు బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి ,మహబూబ్ జాని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ నాయకులు, ముత్తవరపు పాండురంగారావు డిసిసి మాజీ చైర్మన్ , వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ కోదాడ మున్సిపల్ చైర్మన్ ,చిలుకూరు మండల జడ్పిటిసి బోలిశెట్టి శిరీష నాగేంద్రబాబు ,మోతేమండల జడ్పిటిసి పందిళ్ళపల్లి పుల్లారావు అనంతగిరి మండల జడ్పిటిసి కోనతం ఉమా శ్రీనివాస్ రెడ్డి , మోతే మండలం ఎంపీపీ ముప్పాని ఆశ శ్రీకాంత్ రెడ్డిగారు ,చిలుకూరు మండలం ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య నదిగుడెం మండల వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు యాదవ్ మున్సిపల్ కౌన్సిలర్స్ ప్రగతి పద్మ నాగేశ్వరరావు ,పెండెం వెంకటేశ్వర్లు సామినేని ప్రమీల రమేష్ , తిపీరి శెట్టి సుశీల రాజు ,మాజీ ఎంపీపీలు కాసాని వెంకటేశ్వర్లు ,టి రామయ్య ,రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు గురువారెడ్డి ,రాయపూడి వెంకటనారాయణ ,లింగారెడ్డి బిఆర్ఎస్ జిల్లా పార్టీ నాయకులు నూకల మధుసూదన్ రెడ్డి , కోటేశ్వరావు ,పుల్లూరి, ఆఛయ్య మునగాల మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు లింగారెడ్డి యుగంధర్ రెడ్డి ,నడిగూడెం గ్రామ సర్పంచ్ గడ్డం మల్లేష్ యాదవ్ సర్పంచ్ నూకల యుగంధర్ రెడ్డి మంగలి తండ సర్పంచ్ తేజావత్ జబ్బార్ అడ్లూరు కాలనీ సర్పంచ్ కందుకూరి తిరపయ్య మాజీ కౌన్సిలర్ దండా వీరభద్రం బిఆర్ఎస్ పార్టీ నాయకులు , బషాబాయిన భాస్కర్ , పాలడుగు ప్రసాద్ బిఆర్ఎస్ పార్టీ మండల సమన్వయ సభ్యులు ,వివిధ గ్రామాల సర్పంచులు ,ఎంపీటీసీలు ,మాజీ సర్పంచులు ,మాజీ ఎంపీటీసీలు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు , కార్యదర్శులు , బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు 500 మంది పాల్గొన్నారు

# షార్ట్ ఫిల్మ్ లో జిల్లా వాసికి జాతీయ అవార్డు

జగిత్యాల, సెప్టెంబర్24,(మన సాక్షి)




జగిత్యాల జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ విధి కి చెందిన శ్రీమాన్ నంబి వాసుదేవ చర్య, శ్రీమాన్ సృజన చర్య లు షార్ట్ ఫిల్మ్ ద్వారా నిర్మించిన ది ప్లాస్కెట్ షార్ట్ ఫిల్మ్ చిత్రానికి జాతీయ అవార్డును అందుకున్నాడు. జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ జ్యోతిష్యులు శ్రీమాన్ నంబి వేణుగోపాల చర్య కౌశిక, మనుమడైన నంబి వాసుదేవ చర్య షార్ట్ ఫిల్మ్ నిర్మించారు.

నేషనల్ స్థాయిలో లఘుచిత్రాలకు పోటీలు నిర్వహించారు. ఇందులో జిల్లా కేంద్రం కి చెందిన వాసుదేవ దర్శకత్వంలో రూపొందించిన ది ప్లాస్కెట్ అనే లఘుచిత్రం జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి అందుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పలువురు చేతులమీదుగా రివార్డుతో పాటు మెమొంటోను అందుకున్నాడు ది ప్లాస్కెట్ షార్ట్ ఫిల్మ్ కు జాతీయస్థాయిలో అవార్డు అందుకున్న సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, కళాశ్రీ అధినేత గుండేటి రాజు, శ్రీమాన్ నంబి రాంగోపాల చార్య, శ్రీమాన్ నంబి సత్య నారాయణ చార్య,శ్రీమాన్ నంబి పార్థ సారథి తదితరులు అభినందనలు తెలియజేశారు.

# మృతుడి కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సహాయం.

నాగిరెడ్డిపేట్ , సెప్టెంబర్24, మనసాక్షి:-



నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని గోపాల్ పేట్ గ్రామానికి చెందిన వడ్డే రాజేష్ ప్రమాదవశత్తు ఆదివారం చెరువులో పడి మృతి చెందడంతో వడ్డే రాజేష్ స్నేహితులు మృతుని భార్య సుమలతకు 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు, తమ తోటి చదువుకున్న చిన్ననాటి స్నేహితుడు అకాల మరణం చెందటం దురాద్రుష్టకరమని, అతని ఆత్మకు శాంతి కలగాలని స్నేహితులు భగవంతున్ని ప్రార్థిం చారు, మృతుని కుటుంబానికి ఎల్ల వేళలా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో బలరాం , ఆసిఫ్ , రమేష్, అంజయ్య, రాజు, శ్రీనివాస్, మొహమ్మద్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.



# దళితులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని బీజేపీ ధర్నా

**ఇల్లంతకుంట, సెప్టెంబర్ 24, మన సాక్షి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో దళిత మోర్చా ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్ హాజరై మాట్లాడారు.దళితులపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితబంధు అమలు కోసం లక్ష కోట్లు అయినా ఖర్చు చేస్తానన్న కేసీఆర్ ఇచ్చిన హామీ ప్రకారం దళిత బంధు ఇవ్వడానికి ఎందుకు వెనుకాడుతున్నారని ప్రశ్నించారు. అనంతరం రాష్ట్ర నాయకులు దరువు ఎల్లన్న మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో దళితుల ఓట్లను పొందేందుకు కేసీఆర్ దళిత బంధు పేరుతో మోసం చేస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ, మండల అధ్యక్షుడు నాగసముద్రాల సంతోష్, జిల్లా అధికార ప్రతినిధి కొత్త శ్రీనివాస్ రెడ్డి,బత్తిని స్వామి,మామిడి హరిష్,తిప్పారాపు శ్రవణ్, పుణ్ణి సంపత్, దేశెట్టి శ్రీనివాస్, అమ్ముల అశోక్,చెప్యాల గంగాధర్, పొన్నం కృష్ణ,మ్యాకల మల్లేశం, ముత్తక్క,గజ్జల శ్రీనివాస్,గైని శ్రీనివాస్,శ్రీహరి, కట్కూరి తిరుపతి, గౌరవేణి శ్రీకాంత్ మరియు వివిధ గ్రామాల నుండి భారీ సంఖ్యలో దళితులు మహిళలు పాల్గొన్నారు




# అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## సిఐటియు జిల్లా కన్వీనర్ రాజలింగం

**జగిత్యాల ప్రతినిధి,సెప్టెంబర్ 24(మన సాక్షి):**

తమ డిమాండ్ల సాధన కోసం గత14 రోజులుగా అంగన్వాడీ ఉద్యోగులు సమ్మె చేస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోవడం బాధాకరమని వెంటనే ప్రభుత్వాలు చర్చలు జరపాలని సిఐటియు జగిత్యాల జిల్లా కన్వీనర్ ముడుగం రాజలింగు డిమాండ్ చేశారు. గత కొన్ని రోజులుగా ఆర్డీవో ఆఫీస్ ఎదుట అంగన్వాడీలు చేస్తున్న సమ్మె శిబిరాన్ని ఆదివారం సిఐటియు నాయకులు సందర్శించి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన సిఐటియు జిల్లా కన్వీనర్ రాజలింగం మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మె చేస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ ఉద్యోగ సంఘాలతో చర్చలు జరపకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రేటర్మెంట్ బెనిఫిట్ టీచర్లకు 10 లక్షలు, ఆయాలకు 5 లక్షలు చెల్లించాలని కోరారు. అలాగే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు.ఈ రోజు నిరసన కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీలు తమ కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కన్వీనర్లు ఇందూరి సులోచన, ఎం.ఏ. చౌదరి, అంగన్వాడీ టీచర్లు సరిత, స్వప్న, శారద, కళావతి, గంగజమున, జ్యోతి, సౌజన్య, మమత, రజిత, పద్మలతోపాటు పలువురు టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.



# మున్నూరుకాపు వర్తక వ్యాపార సంఘ అధ్యక్షులుగా అంజయ్య పటేల్

**జగిత్యాల ప్రతినిధి,సెప్టెంబర్ 24(,మన సాక్షి):**

మున్నూరుకాపు వర్తక వ్యాపార సంఘం జగిత్యాల అధ్యక్షులుగా దీటి అంజయ్య పటేల్, ప్రధాన కార్యదర్శిగా జంగిలి రవికుమార్ లు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు లింగారెడ్డి, రాజేశం లు తెలిపారు. ఆదివారం స్థానిక ఓ ఫంక్షన్ హాలులో జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. మున్నూరుకాపు వర్తక వ్యాపార సంఘం ఉపాధ్యక్షులుగా రాచకొండ శ్రీనివాస్, చెవుల రవీందర్, శంకర్, అత్తినేని రవి, కోశాధికారిగా తుం గంగాధర్, సహాయ కార్యదర్శులుగా మహేందర్, చిరంజీవి, రమేష్, శ్రీకాంత్ కార్యవర్గ సభ్యులుగా హరీష్, ఉదయ్ కుమార్, రవీందర్, ఈశ్వర్, నాగరాజు, రవీందర్, ఉమాపతి, రాజేందర్, కృష్ణ, కొక్కు రవిలు ఎన్నికైనట్లు తెలిపారు. గౌరవ సలహాదారులుగా డా. పంబి సురేష్, పులిశెట్టి శ్రీనివాస్, చైతన్య, కొలగాని మధు, బండారి రాజుకుమార్, ముసిపట్ల రాజేందర్, చంద్రమౌళి, రాజశేఖర్, గంగారాం, భూమయ్య, రమేష్ లు నియమితులైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.

# మహిళల సంరక్షణకు అధిక ప్రాధాన్యత -

**మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ.**

**సూర్యాపేట సెప్టెంబర్24 మనసాక్షి**



తెలంగాణ రాష్ట్రం లో మహిళల, బాలికల సంరక్షణ కు సిఎం కెసిఆర్, విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. సూర్యాపేట జిల్లా లో మహిళలపై వేధింపుల నివారణకు సఖి కేంద్రం పనిచేస్తుందని అన్నారు.

సూర్యాపేట పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్ నందు నూతనంగా నిర్మించిన సఖి కేంద్రం ను ఆమె ప్రారంభించారు. జిల్లా బాల భవన్ మరియు బాల సదన్ భవనాల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్ స్థానిక 48వ వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ బాల భవన్ నిర్మాణం కొరకు 50 లక్షల రూపాయలు, బాల సదన్ నిర్మాణం కోసం 87.45 లక్షల రూపాయలు, సఖి సెంటర్కు 48.69 లక్షలు మంజూరు చేసిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బాల భవన్ కు తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఆదరణ చూపిస్తూ విద్యతో పాటు లలితకళలు, జానపదం న్రత్యాలను నేర్పిస్తున్న బాలభవన్ ను మంత్రి జగదీష్ రెడ్డి ప్రోత్సాహిస్తున్నారని అన్నారు. మహిళలకు గ్రహ హింస వంటి సమస్యల పరిష్కారానికి సఖి సెంటర్ పనిచేస్తుందని అన్నారు. అదేవిధంగా బాలికల కోసం బాలసదను ఏర్పాటు చేసిన ఘనత మంత్రికే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి డబ్ల్యు ఓ ఆఫీసర్ జ్యోతి పద్మజ, బాలా భవన్ సూపర్డెంట్ రాధాకృష్ణ, డీఈవో అశోక్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కరాటి సయ్యద్, అంజమ్మ, సఖి సెంటర్ యాజమాన్యం, బాలా సదన్ యాజమాన్యం, కళాకారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణఖేడ్ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చెయ్యండి

## బసవేశ్వర ఎత్తి పోతల ప్రాజెక్టు పనులు వెంటనే ప్రారంభించాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి అతిమేల మాణిక్

**కంగ్టి, నారాయణఖేడ్, సెప్టెంబర్ 24, మన సాక్షి :-**



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలు కల్పించాలని ఖేడ్ ప్రాంత ప్రాంత సమగ్ర అభివృద్ధి కోసం 5000 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అతిమేల మాణిక్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఎం నారాయణఖేడ్ ఏరియా కమిటీ సమావేశం స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా అతిమేల మానిక్ మాట్లాడుతూ ఖేడ్ ప్రాంతంలో అనేక వనరులు పాలకుల చిత్తశుద్ధి లేకనే వాటిని వినియోగించడం లేదని అన్నారు. అన్ని ఉన్నా అల్లుని నోట్లో శని" అన్నట్లు ఈ ప్రాంత పరిస్థితి అని అన్నారు. సమగ్ర అభివృద్ధి కావాలంటే పరిశ్రమలు ఏర్పాటు బసవేశ్వర ఎత్తిపోతల ప్రాజెక్టు పూర్తి చేయడం మినీ యూనివర్సిటీ రైల్వే లైన్ జాతీయ రహదారి పూర్తి వైద్యం ప్రజలకు అందుబాటులోకి తేవడం వంటివి పూర్తి చేయాలని ఇది పూర్తి కావాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఖేడ్ ప్రాంతానికి 5000 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ నిధులు కేటాయించాలని అన్నారు పరిశ్రమలు ఏర్పడితే యువకులకు ఉపాధి అవకాశాలు దొరుకుతాయని బసవేశ్వర ఎత్తిపోతల ప్రాజెక్టు శష్యశ్యామలం అవుతదని రైతులకు ఎంతో మేలు జరుగుతూనే ఉన్నారు. ప్రభుత్వం పునాదిరాళ్లు వేయడం తప్ప వాటిని అమల్లోకి తేవడం లేదని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జెడ్ ప్రాంత ప్రజలపై నిర్లక్ష్యం విడనాడి సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమొస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం ఏరియా కమిటీ కార్యదర్శి చిరంజీవి నాయకులు కొటారి నర్సింలు అరుణ్ కాన్సిరాం రమేష్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ కార్డ్ లబ్ధిదారులు ఈ కేవైసీ నమోదు చేసుకోవాలి..!

**కంగ్టి, సెప్టెంబర్ 24, మన సాక్షి :-**

సంగారెడ్డి జిల్లా నూతన తడ్కల్ మండల కేంద్రంలో రేషన్ కార్డులు ఉన్న సభ్యులందరూ ఈ కేవైసీ ( వేలిముద్ర) నమోదు చేసుకోవాలని ఆత్మ కమిటీ డైరెక్టర్ రమేష్, డీలర్ నగేష్, ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపడుతున్న రేషన్ కార్డ్ వెరిఫికేషన్ లో భాగంగా ప్రతి ఒక్కరు తమ వేలిముద్రను నమోదు చేసుకోవాలని సూచించారు. రేషన్ కార్డులో ఎంతమంది ఉంటే అంతమంది వేలిముద్ర నమోదు చేసుకోవాలని కోరారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో దాసరి నారాయణ, రుస్తుం గులాం సబ్ ,యూసుఫ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మిర్యాలగూడ బంద్ ను విజయవంతం చేయాలి

**మిర్యాలగూడ టౌన్, సెప్టెంబర్ 24, మన సాక్షి:**

27న జరిగే మిర్యాలగూడ జిల్లా బంద్ ను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మిర్యాలగూడ గెస్ట్ హౌస్ లో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.జిల్లా ఏర్పాటే ఏకైక లక్ష్యంతో బంద్ కు పిలుపు ఇచ్చామని వ్యాపార, వాణిజ్య వర్గాలు మద్దతు పలకాలని కోరారు.పాలకపక్షాలు స్పందించాలని, వెంటనే జిల్లా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు.బంద్ కు విద్య సంస్థలు, రాజకీయ పార్టీలు, అనుబంధ సంఘాలు, విద్యార్థి, యువజన మహిళ కుల సంఘాలు మద్దతు పలకాలని కోరారు.సమావేశంలో నీల మోహన్ రావు,ఎంపీటీసీ సైదులు, కోల సైదులు,డాక్టర్ రాజు,కళాకారుడు దారం మల్లేష్ యాదవ్,దశరథ్ నాయక్,దుర్గాప్రసాద్,కోటయ్య,జయరాజు, కొత్తపల్లి సైదులు, పోగుల సైదులు గౌడ్,రజక సంఘం అధ్యక్షులు దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి ,సప్రదాయాల ప్రతీక వినాయక చవితి పండుగ

## - జిల్లా అదనపు కలెక్టర్ మోతీలాల్.

**మంచిర్యాల, సెప్టెంబర్ 24, మన సాక్షి.**



సంస్కృతీ,సంప్రదాయాలకు ప్రతీక వినాయక చవితి పండుగనీ, ఆధ్యాత్మిక వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సభావత్ మోతీలాల్ అన్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రం లోని భగత్ సింగ్ నగర్ లో ఏర్పాటు చేసిన వినాయకుని అదనపు కలెక్టర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు. వేదపండితుల ఆధ్వర్యంలో సరస్వతీ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అంజనీ పుత్ర ఛైర్మెన్ గుర్రాల శ్రీధర్ నేతృత్వంలోచేస్తున్న సేవల తో చెరగని ముద్ర వేసుకున్నారనీ,శ్రీధర్ సదా అభినందనీయుడని పేర్కొన్నారు. స్వయం కృషితో ఎదిగిన శ్రీధర్ జీవితం యువత కు స్ఫూర్తి ప్రదాత అన్నారు. పేదలకు అన్నదానం, ఆర్థిక సహాయం అందిస్తూ మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అంజనీ పుత్ర ఎండీ పిల్లి రవి, డైరెక్టర్ లు, భక్తులు పాల్గొన్నారు.

# కరెంటు షాక్ కి గుర్రై అక్కడికక్కడే రైతు మృతి

**రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు ప్రతినిధి సెప్టెంబర్ 24 మనసాక్షి:**



ఈ ఘటన ఆమనగల్లు మండల పరిధిలోని మంగళ పల్లి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం మంగళ పల్లి గ్రామనికి చెందిన ఎడ్ల కృష్ణయ్య (56) ఆదివారం మంగళ పల్లి గ్రామ శివారులో తన వ్యవసాయ భూమి వద్ద కరెంటు మోటారు పెట్టడానికి వెళ్లి కరెంటు షాక్ కి గుర్రై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కుమారుడు యాదయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నట్లు స్థానిక ఎస్సై బలరాం నాయక్ తెలిపారు.

# పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

## ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్

**రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు ప్రతినిధి సెప్టెంబర్ 24 మనసాక్షి:**



మండల పరిధిలోని మాలేపల్లి గ్రామంలోని కాంగ్రెస్ బిజెపి పార్టీల కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి కండువా కప్పి చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మండల వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి,ఆమనగల్లు మున్సిపాలిటీ మైనారిటీ నాయకులు సయ్యద్ ఖలీల్,టిఆర్ఎస్ నాయకులు కోటా శ్రీను,పాల్గొన్నారు.

## గణనాధుని నవరాత్రి ఉత్సవాలలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు ప్రతినిధి సెప్టెంబర్ 24 మనసాక్షి:**



ఆమనగల్లు పట్టణంలో గణనాధుని నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధినాధ్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుని నవ రత్రులు సందర్భంగా నిత్య అన్నదానం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు చలిచీమల సతీష్, కమిటీ సభ్యులు ఎకుల కార్తిక్,జంతుక శివ, వస్పుల కృష్ణ,గోరటి భరత్,లండం రాఘవేందర్ సర్గిగిమల్ల రాజశేఖర్,శంపూరి గణేష్, పసుల హరీష్,జంతుక వినయ్,చింటు,జంతుక రాకేష్,ప్రజలు, భక్తులు, పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభం

**- ప్రారంభించిన మంత్రి మల్లారెడ్డి, డివిజన్ ఇంచార్జ్ సిగురు రేణుక రవి**

**మేడిపల్లి. సెప్టెంబర్ 24 (మనసాక్షి):-** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని15వ డివిజన్ లోని సూరజ్ నగర్ కాలనీలో బీఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయాని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి సిగురు రేణుక రవి ని పార్టీలోకి ఆహ్వానించి, డివిజన్ ఇంచార్జ్ గా అదికారికంగా ప్రకటించి వారితో కలిసి పార్టీ కార్యలయాని ప్రారంభించారు. ఇ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ అన్ని కార్పోరేషన్ లలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎంతో అభివృద్ధి చెందిందని, త్రాగునీరు, డ్రెయినేజీ, సిసి రోడ్లు అన్ని డివిజన్ లలో విలైనంత మేరకు పూర్తి చేశామని అన్నారు. సిగురు రేణుక రవి వారి ఇంటి వద్దనే సోంత స్థలం లో పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసుకుని డివిజన్ ప్రజలకు చేరువగా ఉంటారని మంత్రి మల్లారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమం లో మేయర్ సామల బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, కార్పోరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకలు, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బసవేశ్వర స్వామి పల్లకి ఊరెగింపు.

**నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 24 మనసాక్షి**



శ్రావణ మాసం ముగింపు ఉత్సవం సందర్భంగా ఆదివారం చౌక్ బజార్ బసవేశ్వర స్వామి దేవాలయం ఆలయ ధర్మకర్త బుస్సయ్య స్వామి ఆధ్వర్యంలో ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి సుప్రభాత సేవ, పవిత్ర గంగా జలంతో,శ జల్డి బిందె కార్యక్రమం, మహారుద్రభిశెకం, అష్టోత్తర నియమావళి, అలంకార పంక్తి, ప్రత్యేక పూజలతో పాటు మహిళల మంగళహారతులతో, ఖడ్గ విన్యాసాలతో, స్వామి వారి పల్లకి ఊరేగింపు నిర్వహించారు. తదనంతరం స్వామి వారికి నైవెద్యం, మంగళహారతీ సమర్పిం చారు. ఈ కార్యక్రమంలో బాలింగం, మంజునాథ్, విశ్వనాథ్, జయప్ప, శంకర్, జగదీష్, రవి, రాజేశ్, శశిధర్, మహేశ్, పవిత్ర, సుజాత, రజిత, నాగమణి, శైలజ తదితరులు .



## కాంపౌండ్ నిర్మాణానికి 4 లక్షలు మంజూరు

**ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి**

**నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 24 మనసాక్షి**

కల్వకుర్తి పట్టణంలోని యాదవ కమ్యూనిటీ హాల్ చుట్టూ కాంపౌండ్ నిర్మాణానికి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి ఆదివారం రూ. నాలుగు లక్షలు మంజూరు చేసి ప్రొసీడింగ్ ను కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘ%శీ% నాయకులు రుక్కయ్య యాదవ్, రవి యాదవ్, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## వాడ వాడన అన్నదానాలు

**నేలకొండపల్లి సెప్టెంబర్ 24 మన సాక్షి.**



మండలం లోని వివిధ గ్రామాల్లో ఆదివారం వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలో వాడ, వాడన అంగరంగ వైభవంగా నిర్వహించారు. కొత్తకొత్తూరు లో సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ అన్నదాన కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. పండుగ ను ఎలాంటి ఆవాంచీనయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజెపీ మండల కార్యదర్శి నున్నా రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. నేలకొండపల్లి లో జరిగిన అన్నదాన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కాసాని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. చెన్నారం. బోదులబండ, నేలకొండపల్లి. మంగాపురం తండ . తదితర గ్రామాల్లో అన్నదాన కార్యక్రమం ను నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు...

# కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నిక



**కుల్కచర్ల, 24 సెప్టెంబర్ మన సాక్షి:**

డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కుల్కచర్ల మండల పరిధిలోని తిరుమలాపూర్ అనుబంధ తండా అయినా లాల్ సింగ్ తండా లో డిసిసి ఉపాధ్యక్షులు బోలు సని భీమ్ రెడ్డి,మండల అధ్యక్షులు బిఎస్ ఆంజనేయులు ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక చేయడం జరిగింది. ఈ కమిటీలు గ్రామ కమిటీ అధ్యక్షునిగా గోపాల్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా తులసీరామ్, ఉపాధ్యక్షులుగా రాములు నాయక్ సభ్యులుగా రవి,గోపాల్, శంకర్, కిషన్ రామచందర్ లు ఎన్నిక కావడం జరిగింది. అనంతరం యూత్ అధ్యక్షునిగా విస్లావత్ సురేష్, మహిళా అధ్యక్షురాలుగా మాజీ సర్పంచి రమణమ్మ, జనరల్ సెక్రెటరీగా గోవిందమ్మ, ఉపాధ్యక్షులుగా మనేమ్మ, సభ్యులుగా శివమ్మ, సుమిత్రమ్మ సలహాదారులుగా నీల్యా, శత్రు, లక్ష్మణ్, మన్య,లోక్యా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షుడు గోపాల్ నాయక్ మాట్లాడుతూ.... మా మీద నమ్మకం ఉంచి ఈ అధ్యక్షుడి పదవి కట్ట పెట్టినందుకు వారి నమ్మకాన్ని వామ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం శయ శక్తుల కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ పార్టీ అధ్యక్షులు వెంకటయ్య, కుల్కచర్ల ఎంపిటిసి ఆనందం, పార్టీ సీనియర్ నాయకులు బోయిని కృష్ణయ్య, కాకి ఆనందం మరియు తండవాసులుపాల్గొనడం జరిగింది.



## నూటఎనిమిది ప్రసాదాలతో మహా నైవేద్యం

**లక్షెట్టిపేట్, సెప్టెంబర్ 24 (మనసాక్షి)**

లక్షెట్టిపేట్ మున్సిపాలిటీ లో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా లక్షెట్టిపేట్ మున్సిపాలిటీ లోని శివాలయం వద్ద ఉన్న శ్రీ శివ గణేష్ భక్త మండలి వద్ద గణేశునికి 108 నైవేద్యాలు ప్రసారం సమర్పించడం జరిగింది. ఆదివారం కావడంతో మండపాల వద్ద భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చింతల రంజిత్, రాచర్ల మణికంఠ, వెంకటేష్, రాజేష్,జగతి,సత్యనారాయణ, కోటేష్, రాహుల్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**యువత కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తుంది.**

**నల్లాల ఓదెలు మందమర్రి, సెప్టెంబర్ 24, మన సాక్షి.**

కాంగ్రెస్ నాయకులు నల్లాల ఓదెలు ఆధ్వర్యంలో ఆదివారం చెన్నూరు నియోజకవర్గం కోటపల్లి మండలం నుండి పెద్ద ఎత్తున యువత కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు నల్లాల ఓదెలు మాట్లాడుతూ కాంగ్రెస్ మానిఫెస్టోకు ఆకర్షితులైన యువత రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని,ఈ చేరికలు ఆరంభం మాత్రమేనని రానున్న రోజుల్లో ఇంకా పెద్ద ఎత్తున తన ఆధ్వర్యంలో చేరికలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుర్గం నరేష్ నల్లాల సందీప్ ఫణి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు సన్మానించిన తడ్కల్ సాధన సమితి నాయకుడు

**కంగ్టి, సెప్టెంబర్ 24, మన సాక్షి :-**



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి ని ఆదివారం నూతన తడ్కల్ మండలం సాధన సమితి కమిటీ బాధ్యుడు రాజకుమార్ పాటిల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఎమ్మెల్యే కు పూలమాలలతో శాలువా కప్పి సన్మానం చేశారు. తడ్కల్ ప్రత్యేక మండల ఏర్పాటుకు కృషిచేసిన ఎమ్మెల్యేకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఏళ్ల తరబడి ఆశిస్తున్న తమ మండలం ప్రజల ఆశయాలు నెరవేరాయని రాజకుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రమాద క్షతగాత్రుడికి రూ.10 వేల విరాళం..

**..ఆపదలో ఉన్నవారికి నవీన్ గౌడ్ చేయూత...**

**రంగారెడ్డి జిల్లా,మాడ్గుల ప్రతినిధి, సెప్టెంబర్24: మనసాక్షి:**

మాడ్గుల మండలంలోని నల్లచెరువు గ్రామానికి చెందిన రాసిక రమేష్ గత కొన్ని రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయారు. దీంతో రమేష్ వారి కుటుంబ అవసరాల కోసం ఇతర అవసరాల కోసం తిరగడానికి ఇబ్బందిగా ఉన్నటువంటి తరుణంలో ఆదివారం స్థానిక బీజేపీ నాయకులు వద్దేపల్లి నవీన్ గౌడ్ ని కలిసి తన యొక్క ఇబ్బందులు, ఆర్థిక పరిస్థితులు విన్నవించారు. అందుకు స్పందించిన నవీన్ గౌడ్ వికలాంగుడైన రాసిక రమేష్ 10 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో వద్దేపల్లి మౌనిక నవీన్ గౌడ్ దంపతులు,వార్డు సభ్యులు భోదాసు శ్రీశైలం, కాస వెంకటయ్య, రాజశేఖర్, జంగయ్య, రాసిక మహేష్, కట్ట ఈదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుని పూజలో పాల్గొన్న ప్రముఖులు

**సికింద్రాబాద్,సెప్టెంబర్ 24, మనసాక్షి**



తార్నాక డివిజన్ మాణికేశ్వరి నగర్లో ఓం గణేష్ తాపీ కార్మిక సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని ఆదివారం పలువురు సందర్శించారు. ఈ కార్యక్రమానికి సినీ నటులు,ఎఫ్ ఎన్ ఎన్ సి మాజీ ఉపాధ్యక్షులు,మా మాజీ అధ్యక్షులు శివాజీ రాజా సినీ నటులు శ్రీకాంత్ వర్మ సికింద్రాబాద్ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ కుమార్ తదితరులు విచ్చేసి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సంఘం సభ్యులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తార్నాక డివిజన్ టిడిపి అధ్యక్షులు గండికోట విజయకుమార్, గిరిబాబు,రాజేష్,ప్రభాకర్, శంకర్,కొండేటి కిట్టు,శివ, గోపి,పొట్టి శ్రీను,చిరంజీవి, నవీన్,రామ్,చరణ్,నాగరాజు,శ్రీను,చెర్రీ,మహేష్, నితీష్, గుణ,ధనుష్,తేజ తదితరులు పాల్గొన్నారు.

## చేపలు పట్టేందుకు వెళ్లి నీటమునిగి యువకుడి మృతి.

**నాగిరెడ్డిపేట్, సెప్టెంబర్ 24, మన సాక్షి :-**



నాగిరెడ్డి పేట్ మండల కేంద్రంలోని గోపాల్‌పేట్ గ్రామానికి చెందిన యువకుడు వల్లెపు రాజేష్ ( 30 ) చేపలు పట్టెందుకు వెళ్లి చేపలు పట్టే క్రమంలో ప్రమాద వశాత్తు నీటిలో మునిగి మృతి చెందినట్టు ఎస్సై రాజు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం... గోపాల్ పేట్ గ్రామానికి చెందిన వల్లెపు రాజేష్ శు క్రవారం మధ్యాహ్నం తన స్నేహితుడు బూర్గుపల్లి లక్ష్మీ నారాయణ తో కలిసి గ్రామ సమీపం లోని కాశి రెడ్డి కుంటలో చేపలు పట్టేందుకు వెళ్లాడు. చేపలు పట్టే క్రమంలో రాజేష్ ప్రమాదవశాత్తు నీట మునిగినట్టు తెలిపారు. రాజేష్ వెంట ఉన్న లక్ష్మీనారాయణ ద్వారా సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు కాశిరెడ్డి కుంట కు వెళ్లి అతని ఆచూకీ కోసం గాలించగా శుక్రవారం రాత్రి వరకు అతని ఆచూకీ లభించ లేదు. దీంతో శనివారం అగ్నిమాపక సిబ్బంది జాలర్ల సహాయంతో రాత్రి వరకు గాలించినా రాజేష్ మృత దేహం జాడ తెలియలేదు. రెండు రోజుల తర్వాత ఆదివారం ఉదయం రాజేష్ మృతదేహం కాశిరెడ్డి కుంటలో నీటిపైన తేలిందని ఎస్సై తెలిపారు. మృతుని భార్య సుమలత ఆదివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రాజు తెలిపారు. మృతునికి భార్య సుమలత, ఇద్దరు ఆడకూతుర్లు రవళి, రష్మిక ఉన్నారు.

## గణనాథునికి ప్రత్యేక పూజలు.

**నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 24 మనసాక్షి**



భారత సంస్కృతి సాంప్రదాయమైన వినాయక నవరాత్రి ఉస్థవాలు శాంతియుతంగా జరుపుకొవాలని ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు గీత విశ్వనాథ్ అన్నారు. స్థానిక సాయి విజయ కాలనీ లో ప్రతిష్టించిన వినాయకునికి మంటపం దగ్గర ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భజన సంకీర్తనలతో పాటు, కోలాట ఆటలతో, కాలనీ మహిళలు పాటు ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు, చిన్నారులు, భక్తులు పాల్గొన్నారు.



# సభా స్థలాన్ని పరిశీలించిన

## మంత్రి కొప్పుల, ఎమ్మెల్యే సంజాయ్ కుమార్

**జగిత్యాల ప్రతినిధి,సెప్టెంబర్24(మన సాక్షి)**

ఐటి పురపాలక శాఖ మంత్రివర్యులు కేటీఆర్ జగిత్యాలలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి వచ్చే అక్టోబర్ నెల మొదటి వారంలో రానున్న నేపథ్యంలో సభా స్థలాన్ని ఎంపిక చేసే సందర్భంగా చల్ గల్ పండ్ల మార్కెట్ , వివేకానంద మినీ స్టేడియం న్ని పరిశీలించారు. ఈ స్థలాన్ని పరిశీలించిన వారిలో మంత్రి కొప్పుల ఈశ్వర్ ,ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, జెడ్పీ చైర్పర్సన్ ధావ వసంత సురేష్ ,స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రాజేశం గౌడ్,జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా ,ఎస్పీ భాస్కర్, అదనపు కలెక్టర్ దివాకర, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్ ,ఆర్డీవో నరసింహ మూర్తి డిఎస్పీ వెంకట స్వామి సిఐ వెంకటేశ్వర్లు, అరిఫ్ అలి ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి యువసేన ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదం వితరణ

**జగిత్యాల ప్రతినిధి,సెప్టెంబర్24,(మన సాక్షి)**




విఘ్నేశ్వరుడి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలలో పద్మశాలి యువసేన ఆధ్వర్యంలో మహా అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి యువసేన అధ్యక్షులు సిరిపురం వినోద్ మాట్లాడుతూ సకల దేవతలోకెల్లా తొలి పూజలు అందుకునే విగ్నేశ్వరుని పూజించడం వల్ల అందరి విఘ్నాలు తొలగిపోతాయన్నారు, యువసేన ఆధ్వర్యంలో ఈ సంవత్సరం మొదటిసారిగా విగ్నేశ్వరున్ని నిలిపి భక్తిశ్రద్ధలతో గణపతి నవరాత్రి ఉత్సవాలు జరుపుతూ ఈ మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ అన్నదానానికి సహకరించిన పద్మశాలి సంఘ సభ్యులకు, యువసేన సభ్యులకు భక్తులందరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి మండల అధ్యక్షుడు అయ్యేరి దశరథం మండల కార్యదర్శి పెంబి మహేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు సంబారి శంకర్ పట్టణ సంఘ అధ్యక్షులు సిరిపురం రవీందర్ ,రుద్ర లక్ష్మీ రాజాం, చిప్ప భరత్, యువసేన సభ్యులు దువ్వ జగదీష్,కొక్కుల నాగ రాజు ,సంబారి ప్రశాంత్, కొండవత్తిని రాజాశేఖర్ మోర సతీష్, పోతు సురేష్, చిలేవేరి నవీన్,గుజ్జెటి నాగరాజు ,సిరిపురం వసంత్,సిరిపురం ప్రసాద్ పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం వెళ్లి క్యులైన్ లో భక్తుడు మృతి.


**నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 24 మనసాక్షి**



తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి ని దర్శనం కోసం వెళ్ళి వరుసలో నిలబడి గుండె పోటు తో మృతిచెందాడు. వివరాల్లోకి వెళితే నారాయణపేట జిల్లా కేంద్రం లోని బాహార్ పేట వీధికి చెందిన నర్సిములు ( 60) కుటుంబ సభ్యులతో తిరుపతి కి బయలుదేరారు. . తిరుమల కు చేరుకుని ఆదివారం ఉదయం 7 గంటల సమయంలో క్యులైన్ లోనే గుండెపోటు తో నర్సప్ప మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుడు నర్సీపట్నం నారాయణపేట ఎక్సైజ్ కార్యాలయంలో తాత్కాలిక పద్ధతిన పనిచేస్తున్నాడు. ఎక్సైజ్ ఆఫీస్ లో 25 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. మృతుడికి భార్య గోవిందమ్మ , ఇద్దరు కొడుకులు ఉన్నారు. ఈ విషయం తెలిసిన వార్డ్ కౌన్సిలర్ బసపురం వెంకట్రములు హుటాహుటిన ప్రత్యేక వాహనం లో తిరుపతి కి బయలు దేరారు.

# విఘ్నేశ్వరుడి కి ప్రత్యేక పూజలు.

**నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 24 మనసాక్షి**



జిల్లా కేంద్రంలో ని బ్రాహ్మణ వాడి లో శ్రీ చౌడేశ్వరి యూత్ అసోసియేషన్ వినాయకుని మండపం వద్ద ఆదివారం వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చౌడేశ్వ రి యూత్ మండపం నిర్వాహకులు చింత భీమాయ్య, చింత శంకర్, సంఘ నాగరాజు, జనార్ధన్, మెలిగిరి కాంబ్లె, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగా వైభవంగా గోపాలకాలువలు

**లక్షెట్టిపేట సెప్టెంబర్ 24 (మన సాక్షి)బీ**



మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మండలం జేండావేంకటపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కోత్తపల్లి లోని శ్రీ అభయ ఆంజనేయ ఆలయం వద్ద ఆదివారం రోజున వినాయకుని నవరాత్రుల సందర్భంగా శ్రీకృష్ణుడు,గోపికలు, గొల్లభామల వేషధారణలతో కనువిందు చేస్తు గోపాలకాలువలను గ్రామ ప్రజల ఆధ్వర్యంలో అంగరంగా వైభవంగా నిర్వహించడం జరిగింది. గ్రామంలోని పాడి పశువు సుఖసంతోషాలతో విరాజిల్లాలని గోపాలకాలువలను తీయడం జరిగింది. ఆలయం వద్దకు తరలి వచ్చిన గ్రామ ప్రజలందరికీ బోద్దూకూరి లచ్చయ్య , ఆంజయ్య-సుగుణ దేవి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాకారులు గ్రామ ప్రజలందరూ పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసీన ఎమ్మెల్యే....

**రంగారెడ్డిజిల్లా,మాడ్గులప్రతినిధి,సెప్టెంబర్ 24: మనసాక్షి:**

మండలంలోని జర్పులతండా, అప్పారెడ్డిపల్లి, ఇర్విన్ గ్రామాలకు చెందిన ముగ్గురు లబ్ధిదారులకు ఆదివారం ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సీఎం ఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాసంలో మాడ్గుల మండలంలోని జర్పులతాండకు చెందిన చిట్టికి 2లక్షల 50 వేల ఎల్ఓసీ చెక్కు,అప్పారెడ్డిపల్లికి చెందిన వెంకటయ్యకు 91 వేల రూపాయల ఎల్ఓసీ చెక్కు, ఇర్విన్ గ్రామానికి చెందిన ఇంద్రనిల్ రెడ్డిలకు జూరైన 24 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



# ఎంకెమూరిలో సిసి రోడ్ ను ప్రారంభించిన

## ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి

**కంగ్టి, సెప్టెంబర్ 24, మన సాక్షి :-**

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలంలోని ఎంకెమూరి గ్రామంలో 15 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతాన్ని ఎప్పుడు వెనక బడ్డ ప్రాంతంగానే గత ప్రభుత్వాలు ఇక్కడి నాయకులు చేశారని కానీ నేడు నారాయణఖేడ్ నుంచి కంగ్టి వరకు డబుల్ లైన్ రోడ్డు నిర్మాణం చేసుకున్నాం అన్నారు. ఈ ప్రాంతంలో త్రాగు నీరు కూడా దొరకని పరిస్థితి నుండి నేడు ఇంటింటికి నళ్ళ నీళ్ళు అందించటం జరిగింది అన్నారు. ఈ ప్రాంతాన్ని అన్నీ విధాలా మునుపటి కంటే అభివృద్ధిలో ముందుకు తీసుకువచ్చాం అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ సంగీత వెంకట్ రెడ్డి, జడ్పిటిసి కోట లలిత ఆంజనేయులు,మండల పార్టీ అధ్యక్షులు ఎస్కే గంగారాం,సర్పంచ్ బాలాజీ పాటిల్,ఉప సర్పంచ్ శివరాజ్,నాయకులు మారుతి రెడ్డి,పండరి రెడ్డి,వెంకట్ రావు,పండరి తదితరులు పాల్గొన్నారు.



# అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న...

**కొరివి యువసేన యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం**

**కురవి, సెప్టెబరు 24(మన సాక్షి):**

అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని కొరివి యువసేన వారు యూత్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ యువసేన యూత్ ఆధ్వర్యంలో శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవం సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కురవి గ్రామానికి చెందిన నద్దునూరు విజయలక్ష్మి మహేష్ దంపతులు వారి తల్లిదండ్రులైన నద్దునూరి భారతమ్మ వెంకన్న గార్ల జ్ఞాపకార్ధంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమంలో కురవి ఎస్సై బైరు గోపి , ఉప సర్పంచ్ సంగం భరత్ ,వార్డు సభ్యుడు మల్లికార్జున్ ,గ్రామస్తులు యాదవ సోదరులు అన్ని రకాల కులస్తులు పాల్గొని విజయవంతం చేశారు. యువసేన యూత్ సుమారు 1000 మందికి పైగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి , గణపతి నవరాత్రి ఉత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో శ్రేయస్కరం. కార్యక్రమంలో యువసేన యూత్ సభ్యులు వెంకట్ రెడ్డి ,వినయ్ ,రాము ,మధు ,మహేష్ ప్రవీణ్ పాల్గొన్నారు.



# మరొకసారి కెసిఆర్ ప్రభుత్వానికి ప్రజలు పట్టాం కట్టాలి

## బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల

## రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్ దే

**జగిత్యాల ప్రతినిధి,సెప్టెంబర్24,(మన సాక్షి)**

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధించిందని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన ఘనత కేసిఆర్ కి దక్కుతుందని, గతంలో ప్రభుత్వాలు చేసిన అభివృద్ధి శూన్యం అని, రాబోయే కాలంలో వచ్చే శాసనసభ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కేసిఆర్ కు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పెన్షన్ దారుల ఆత్మీయ సమ్మేళనంలో తెలిపారు. మల్లాపూర్ మండల కేంద్రంతోపాటు పాతదామరాజుపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన పెన్షన్ దారుల కార్డుల పంపిణీ కార్యక్రమంలో కోరుట్ల శాసనసభ్యులు విద్యాసాగర్ రావు ,బీఆర్ఎస్ కోరుట్ల నియోజకవర్గ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక కెసిఆర్ ఇచ్చిన హామీలు ప్రతి ఒక్కటి నెరవేర్చాడని, రాష్ట్ర అభివృద్ధికి పాటు పడ్డాడని, ఉచిత విద్యుత్, రైతుబంధు, ఆసరా పెన్షన్ కళ్యాణ లక్ష్మి ఇలా వినూత్న కార్యక్రమాలు చేపట్టి రాష్ట్ర ప్రజలకు మేలు కలిగేలా చేసాడని అన్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది కాంగ్రెస్ బిజెపి నాయకులు గ్రామాల్లో తిరుగుతున్నారని అలాంటి వారిని నమ్మొద్దని మరొకసారి కెసిఆర్ ప్రభుత్వానికి ప్రజలు జై కొట్టలని కోరారు. రాబోయే రోజుల్లో పెన్షన్ల పెంపు పై రాష్ట్ర ముఖ్యమంత్రి నోటి వెంట గొప్ప మాట వింటారని అన్నారు. ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రజలు నన్ను నాలుగు సార్లు ఆదరించారని నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశానని, కెసిఆర్ నాయకత్వంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని రాబోయే రోజుల్లో తన కుమారుడైన సంజయ్ నీ ప్రజలు ఆదరించాలని, ప్రజాసేవకుడిగా ఇప్పటికే ఎన్నో కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు చేరువయ్యాడని, డాక్టర్ వృత్తిని వదిలి ప్రజలకు సేవ చేసేందుకు సంజయ్ వచ్చాడని, వచ్చే ఎన్నికల్లో సంజయ్ ని శాసనసభకు పంపాలని సాగర్ రావు ప్రజలని కోరారు. అత్యధిక పెన్షన్లు వచ్చేది మన నియోజకవర్గానికి అని, ఇంకా పెన్షన్ దారుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని,బీడీ పెన్షన్ రాని వారు త్వరలోనే శుభవార్త వింటారని, నియోజకవర్గ అభివృద్ధికి సంజయ్ మరింత పాటుపడతారని, నియోజవర్గ ప్రజలు సంజయ్ ని ఆదరించాలని ఎమ్మెల్యే విద్యా సాగర్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ సరోజన, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు మైదాసు శ్రీనివాస్, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు కొమ్ముల జీవన్ రెడ్డి, ఇన్చార్జి ఎంపీడీవో జగదీష్,వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, సింగిల్ విండో చైర్మన్లు అధికారులు, కార్యదర్శులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దుబాయిలో ఘనంగా వినాయక నవరాత్రి వేడుకలు

**దుబాయి, సెప్టెంబర్ 24 (మనసాక్షి)**



గణపతి నవత్రోత్సవాలను పురస్కరించుకుని పార్వతీపుత్రుడు ఆదివారం ఏడోవ రోజు విశేష పూజలందుకున్నాడు. తెలుగు రాష్ట్రాలలోనే కాకుండా దుబాయ్ లోని బార్ దుబాయ్ ప్రాంతంలో అద్నాన్ కార్ వాష్ కంపెనీ ఉద్యోగులు ఆధ్వర్యంలో వినాయకుడి ఏర్పాటు చేశారు. అద్నాన్ కార్ వాష్ కంపెనీ యం.డి బొల్లి కుమార్ తో పాటు కంపెనీలో పని చేసే ఉద్యోగులు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బార్ దుబాయ్ ప్రాంతంలో ఉన్న రాజన్న సిరిసిల్ల జిల్లా, జగిత్యాల, కరీంనగర్, నిజామాబాద్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అద్నాన్ గ్రూప్ ఆఫ్ కంపెనీ యం.డి బొల్లి కుమార్ మాట్లాడుతూ.. గత రెండేళ్లుగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. గణపతి నవరాత్రోత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నమని అన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. మహా అన్నదాన కార్యక్రమానికి 500 లకు పైగా భక్తులు పాల్గొనట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొల్లి కుమార్, యండి. మైహబూబ్,దేశావేని రాకేష్, బొండ్ల గణేష్, దరిశెట్టి బాలకిషన్, రాజు,, బొల్లి కొమురయ్య, పుట్టుకపు మధు,కోక్కుల వంశీ,బొల్లి జెలందర్, చీడబోయిన మహేష్, వేల్పుల రాజ్ కుమార్,తిరుపతి, మోత్కుపల్లి రవి, మనీష్ అద్నాన్ కార్ వాష్ కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.